# తరంగాలు

## రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్: గద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

21 జూలై 2024

సంపుటి : 02

సంచిక : 47

పేజీలు : 10

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna






# సివిల్స్ అభ్యర్థులకు చేయూత

- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకం ప్రారంభం
- సింగరేణి ఆర్థిక సాయంతో అభ్యర్థులకు భరోసా
- ఇకనుంచి ఏటా జూన్‌లో జాబ్ క్యాలెండర్
- డిసెబర్ కల్లా అపాయింట్‌మెంట్లు
- నిరుద్యోగులకు అండగా నిలవడమే మా లక్ష్యం
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



తరంగాలు-హైదరాబాద్,

తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. సివిల్స్ అభ్యర్థులకు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా రూ.లక్ష

-మిగతా 2 లో




## కాంగ్రెస్ కుట్రలు గోదావరిలో కొట్టుకు పోయాయి

- కాళేశ్వరం సగర్వంగా సలాం చేస్తోంది: కెటిఆర్ ట్వీట్

తరంగాలు-హైదరాబాద్,

ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి నదిలో కాంగ్రెస్ కుట్రలే కొట్టుకుపోయాయని.. కానీ, కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రం సగర్వంగా తలెత్తుకుని సలాం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరిలో వరద పోటెత్తుతున్నది. మేడిగడ్డ బరాజ్‌లో పిల్లర్లు కుంగిన విషయం తెలిసిందే. దీనిపై అధికార కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేటీఆర్ ఆ పార్టీకి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆ పార్టీ సర్కారుకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పోటెత్తిన వరదకు దుష్టశక్తుల పన్నాగాలే పటాపంచలయ్యాయన్నారు. కేసీఆర్ సమున్నత

-మిగతా 2 లో



# నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

- అత్యంత సుందరగా ఆలయ అలంకరణ
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- సిసి కెమెరాల ఏర్పాటు..పటిష్ట బందోబస్తు

తరంగాలు-హైదరాబాద్,

ఆదివారం జరుగనున్న సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాల నేపథ్యంలో అలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గత రెండు మూడు రోజులుగా పలువురు మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు.తెలంగాణ దశాబ్ది బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా

-మిగతా 2 లో



## పాఠశాల పనివేళల్లో మార్పులు

ఉదయం 9 నుంచి సాయంత్రం 4.15 వరకు టైమింగ్స్

హైదరాబాద్,

తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ పనివేళల మార్పు గురించి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పని చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పని చేస్తున్న

-మిగతా 2 లో



## మా ఎమ్మెల్యేలను బెదిరించి చేర్చుకుంటున్నారు

- రాష్ట్రంలో రాజ్యాంగంపై దాడు జరుగుతోంది
- నిరుద్యోగ హామీలను తుంగలో తొక్కారు
- గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం

హైదరాబాద్,

మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చని అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కెటిఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు శనివారం గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిశారు.

-మిగతా 2 లో

# అప్రమత్తంగా ఉండాలి
# కలెక్టర్లకు సిఎస్ ఆదేశం



- వాయుగుండం ప్రభావంతో విస్తారంగా వర్షాలు
- భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి
- ప్రాజెక్టులకు భారీగా వచ్చి చేరుతున్న నీరు
- పలు ప్రాంతాల్లో సింగరేణి బొగ్గు ఉత్పత్తికి అంతరాయం
- పలు ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం

తరంగాలు-హైదరాబాద్

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండం తీరం వైపునకు కదులుతోంది. పూరీ తీరానికి 40 కిలో మీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రకృతమైందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఒడిశా- ఛత్తీస్ గఢ్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉత్తర తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. మరోవైపు ఇప్పటికే తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ

-మిగతా 2 లో

## పర్యాటక ప్రాంతాలను గుర్తించాలి




- ప్రజలు వెళ్లేలాగా ప్రమోట్ చేయాలి
- పర్యాటక ఆదాయంపైనా దృష్టి పెట్టాలి
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క సూచన

హైదరాబాద్, రాష్ట్రంలో అదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్ వంటి జిల్లాల్లో పచ్చని, దట్టమైన అడవులు.. జలపాతాలు ఉన్నాయి. వాటిని గుర్తించి ఐటీ ఉద్యోగులు, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించి ఆదాయాన్ని పెంచుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి

-మిగతా 2 లో

## ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదు



- పోలీస్ రాజ్యంగా మారిన తెలంగాణ
- ఈటెల రాజేందర్ విమర్శలు

హైదరాబాద్,

కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను అమలు చేయడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో కంటే.. రేవంత్ ప్రభుత్వంలోనే పోలీసులు రెచ్చిపోతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు మాత్రమే ఓటర్లు కాదు..

-మిగతా 2 లో

## కాంగ్రెస్ కుట్రలు గోదావరిలో కొట్టుకు పోయాయి

(మొదటి తరువాయి)

సంకల్పం.. జై కొడుతోంది.. జల హారతి పడుతోందని పేర్కొన్నారు. లక్షల క్యూసెక్కుల గంగా ప్రవాహంలో లక్షకోట్లు వృధా చేశారనే విమర్శలే గల్లంతయ్యాయన్నారు. మేడిగడ్డ బ్యారేజీ మాత్రం.. మొక్కవోని దీక్షతో నిలబడిందన్నారు. కొండంత బలాన్ని చాటిచెబుతోందని పేర్కొన్నారు. ఎవరెన్ని కుతంత్రాలు చేసినా.. దశాబ్దాలుగా దగాపడ్డ.. ఈ తెలంగాణ నేలకు ఇప్పటికీ.. ఎప్పటికీ.. మేడిగడ్డే మన రైతుల కష్టాలు తీర్చే 'మేటి'గడ్డ అన్నారు. కాళేశ్వరమే కరువును పారదోలే 'కల్పతరువు' అని తెలిపారు. బురద రాజకీయాలను భూస్థాపితం చేసిన ఈ మానవ నిర్మిత అద్భుతానికి. కేసీఆర్ సర్‌కు తెలంగాణ సమాజం పక్షాన మరోసారి సెల్యూట్' అంటూ ట్వీట్ చేసిన కేటీఆర్.. ఈ సందర్భంగా గోదావరిలో వరదకు సంబంధించిన వీడియోను సైతం జతం చేశారు.

## పర్యాటక ప్రాంతాలను గుర్తించాలి

(మొదటి తరువాయి)

విక్రమార్క అన్నారు. శనివారం ఆయన సచివాలయంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పర్యాటక, సాంస్కృతిక, క్రీడా, ఎన్సీసీపై బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. సాంస్కృతిక సారధి కళాకారులు గత ఏడు నెలలుగా ఏ విధులు నిర్వహిస్తున్నారని డిప్యూటీ సీఎం ఆరా తీశారు. కళాకారులను సమాజ అభివృద్ధికి పూర్తిగా వాడుకోవడం లేదు.. వారి సేవలు వినియోగించుకునేందుకు ఓ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో అనేక నిర్మాణాలు ప్రారంభించి మధ్యలో వదిలేసింది.. ఫలితంగా వందలాది కోట్ల రూపాయల ప్రజాధనం నిరుపయోగమైంది.. గతంలో ప్రారంభించి 90 శాతం పూర్తి చేసిన భవనాలను గుర్తించి నిర్మాణాలు పూర్తి చేయండి, మిగిలిన భవనాలు దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో క్రీడా మైదానాలు ఉన్నాయి.. వాటిని నిరుపయోగంగా ఉంచడం మూలంగా ఆక్రమణలు జరుగుతున్నాయి.. అధికారులు వెంటనే స్పందించి.. నిత్యం క్రీడలు నిర్వహించి? మైదానాలను ఉపయోగించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని రెసిడెన్షియల్ విద్యార్థులకు క్రీడా మైదానాల్లో క్రీడలు నిర్వహించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. కొన్నిచోట్ల క్రీడా మైదానాలు ఆక్రమణలకు గురైనట్టుగా సమాచారం ఉంది.. వెంటనే ఆ విషయాలపై దృష్టి సారించి ఆక్రమణ దారులను ఖాళీ చేయించండి.. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఏడాది మొత్తంగా ప్రభుత్వ క్రీడా మైదానాల్లో యాక్టివిటీ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదు

(మొదటి తరువాయి)

ప్రజలే మళ్లీ ఓట్లు వేయాలని రేవంత్ గుర్తుంచుకోవాలని అన్నారు. నిరుద్యోగుల సమస్యలపై శనివారం బీజేవైఎం మహాధర్నా చేపట్టింది. ఈ మహాధర్నాలో ఈటల రాజేందర్ పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఐదేళ్ల తర్వాత ప్రజల దగ్గరకు రావాలని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రేవంత్‌కు వందేళ్ల కోసం ప్రజలు అధికారం ఇవ్వలేదని స్పష్టం చేశారు. భేషజాలకు పోకుండా జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ ఇచ్చిన హామీలనే నిరుద్యోగులు అడుగుతున్నారని గుర్తుచేశారు. అమలు చేసే దమ్ముంటేనే ఎన్నికల్లో హామీలు ఇవ్వాలని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే అంతిమ నిర్ణేతలని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. గ్రూప్ - వన్‌లో 1:100 ప్రకటించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఇంట్లో ఇబ్బంది లేకపోవచ్చు కానీ నిరుద్యోగులది ఇల్లు గడవని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాళ్ల కిందకి నీళ్లు వస్తే.. రేవంత్ రెడ్డికి తెలుస్తుందని చెప్పారు. రేవంత్ చేసే మంచి, చెడు ఏంటో నిరుద్యోగులు లెక్క కడుతున్నారని ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు.

## పాఠశాల పనివేళల్లో మార్పులు



(మొదటి తరువాయి)

సంగతి తెలిసిందే. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ యథావిధిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు కొనసాగుతాయని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇక హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కూడా యథావిధిగా ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలల నిర్వహణ కొనసాగనున్నట్లు స్పష్టం చేశారు.

# నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

(మొదటి తరువాయి)

నిర్వహిస్తుందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నగరవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో చెక్కుల పంపిణీ పూర్తయిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా 10 శాతం అదనంగా కేటాయించినట్లు చెప్పారు. ఈనెల 28న లాల్‌దర్వాజా సింహవాహిని ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాలిబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జిమండి నల్లపోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సరూర్‌నగర్ ఎన్టీఆర్ నగర్‌లోని ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహా కాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ మహాకాళి బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని నిర్వాహకులు ఆహ్వానించారు. మహాకాళి జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయని డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ శుక్రవారం తెలిపారు. సుమారు 1500 మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 400 సీసీ కెమెరాలతో పాటు మహాకాళి ఠాణాలో ప్రత్యేక జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు గ్రేటర్ ఆర్టీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆది, సోమవారాల్లో 24 డిపోల నుంచి సికింద్రాబాద్‌కు మొత్తం 175 బస్సులను నడుపుతున్నట్లు వెల్లడించింది. భక్తుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ - 99592 26147, జేబీఎస్ - 99592 26143, ఎంజీబీఎస్ - 99592 26130 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని వివరించారు.సికింద్రాబాద్‌లో ఈ నెల 21న బోనాల వేడుకల్లో పాల్గొనాలని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కలిశారు.

# సివిల్స్ అభ్యర్థులకు చేయూత

(మొదటి తరువాయి)

ఆర్థిక సాయం అందించనున్నారు. నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడ మే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అందుకే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. గత పదేళ్లలో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగిందని అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని మార్పులు చేశామని తెలిపారు. గ్రూప్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. అంతకుముందు సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రం ఏర్పడింది. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. నిరుద్యోగుల బాధలు మాకు తెలుసు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చాం. టీజీపీఎస్సీని పునర్వ్యవస్థీకరించాం. పరీక్షలు మాటిమాటికి వాయిదా పడటం మంచిదికాదు. అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకుని గ్రూప్-2ను వాయిదా వేశాం. నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం అని సిఎం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నాం. జూన్ 2న నోటిఫికేషన్, డిసెంబర్ 9 లోపు ఉద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్ రూపొందిస్తాం. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరఫున సాయం చేస్తున్నాం. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు కచ్చితంగా జాబ్ సాధించాలి. సివిల్స్ సాధించి మన రాష్ట్రానికే రావాలి. ఐఏఎస్, ఐపీఎస్‌లు మన వారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుంది. నోటిఫికేషన్ ఇచ్చి సమయానికి పరీక్షలు నిర్వహించిన దాఖలాలు గత పదేళ్లలో లేవు. అందుకు కారణమేదైనా యువత ఉజ్వల భవిష్యత్ ఆగమైంది. దురదృష్టవశాత్తూ కొన్నేళ్లుగా తెలంగాణలో యువత ఉద్యోగాలకు సన్నద్ధమయ్యేదానికంటే.. పరీక్షల్లో జరిగే నిర్వహణ లోపాలపై కొట్లాడేందుకే వారి సమయం వృథా అయ్యింది. యూపీఎస్సీ ఎప్పుడు పరీక్షలు నిర్వహించినా.. వాటిపై ఆరోపణలు లేవు. అందుకే మేం గతంలో యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిశాం. యూపీఎస్సీ తరహాలో కొన్ని మార్పులు చేసి వెంట వెంటనే నోటిఫికేషన్లు ఇస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. డీఎస్సీ పరీక్షలు కొనసాగుతున్నాయన్నారు. నిరుద్యోగుల ఇబ్బందులను గుర్తించి గ్రూప్-2 పరీక్ష వాయిదా వేశామని చెప్పారు. ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే అని తెలిపారు. పకడ్బందీ ప్రణాళికతో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ ఏటా మార్చిలోగా అన్ని శాఖలలో ఖాళీల వివరాలు తెప్పించుకుంటామన్నారు. జూన్ 2 లోగా నోటిఫికేషన్ వేసి డిసెంబర్ 9లోగా నియామక ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి సంస్థకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వ తరఫున సాయం చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నాం. మరోవైపు, తెలంగాణ స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటుపై ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థినీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ వర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర పరిశ్రమల విభాగం ఢిల్లీ, హర్యానాలో ఉన్న స్కిల్ యూనివర్శిటీలను పరిశీలించి.. స్కిల్ వర్శిటీ నమూనా ముసాయిదా తయారుచేసినట్లు పేర్కొన్నారు. ఫార్మా, కన్‌స్ట్రక్షన్స్, బ్యాంకింగ్÷నాన్స్ సర్వీసెస్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్, రిటైల్, యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ అండ్ కామిక్స్.. తొలుత ఆరు రంగాల్లో ఉపాధి అవకాశాలున్న కోర్సులు ప్రవేశపెడతారని అన్నారు. తొలి ఏడాది 2 వేల మందితో ప్రారంభించి క్రమంగా ఏడాదికి 20 వేల మందికి ఈ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తారని వివరించారు.

## అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్లకు సిఎస్ ఆదేశం

(మొదటి తరువాయి)

ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి పెరుగుతూ వస్తోంది. తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురవడంతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ప్రాణహిత నది వరద ప్రమాద స్థాయిని దాటి ప్రవాహిస్తోంది. భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. గోదావరి వద్ద నీటమట్టం 30.5 అడుగులకు చేరుకోవడంతో మూడో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. చర్లలోని తాలిపేరు ప్రాజెక్టు 20 గేట్లు ఎత్తి 66900 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 18,275 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతోంది. శ్రీరాంసాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులుకాగా ప్రస్తుతం 1066 అడుగుల వరకు నీరు చేరింది. ఎడతెరిపి లేకుండా కురుస్తోన్న కుండపోత వానలకు వాగులు, వంకలు పొంగిపొర్లు తున్నాయి. ప్రాజెక్టులు నిండు కుండలా మారాయి. నిన్న రాత్రి నుంచి వర్షం కురుస్తోనే ఉంది. అయితే ఈ వారాంతంలో తెలంగాణ రికార్డు వర్షపాతాన్ని నమోదు చేసింది. రెండ్రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు హెచ్చరించారు. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. పలు ప్రాంతాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లాలోని వెంకటాపురంలో అత్యధికంగా 109 మి.మీ. వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్లలో 96.8 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్, మహబూబాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో 40 నుంచి 80 మి.మీ. వర్షపాతం నమోదైంది. వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## మా ఎమ్మెల్యేలను బెదిరించి చేర్చుకుంటున్నారు

(మొదటి తరువాయి)

ఆ తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణరాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా తుంగలో తొక్కుతోందో ఆయనకు వివరించాం. హామీలు అమలు చేయాలన్న విద్యార్థుల అరెస్టులు, అక్రమ కేసులతో భయానక వాతావారణం సృష్టిస్తున్నారని వివరించామని అన్నారు. గవర్నర్ చాలా సీరియస్‌గా ఈ అంశాలపై స్పందించారు. హోంశాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగు తానని చెప్పారు. మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపాం. దీనిపై న్యాయపోరాటం చేస్తున్నామని.. స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేశామని ఆయనకు వివరించాం. ప్రొటోకాల్ ఉల్లంఘనలను కూడా గవర్నర్‌కు వివరించాం అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు భారాస అండగా అండగా ఉంటుందని.. వారికి కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చే వరకూ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. రెండు ముఖ్యమైన అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గవర్నర్‌కు తెలియజేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతూ.. అప్రజాస్వామికంగా విద్యార్థులపై దాడులు చేసి కేసు పెడుతున్నట్లు చెప్పాం. విద్యార్థులపై లాఠీలు ఝుళిపిస్తూ.. భయానక వాతావరణం సృష్టించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను యూనివర్సిటీల్లో చూస్తున్నామని కేటీఆర్ తెలిపారు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పి ప్రకటనలు ఇచ్చారని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. కేసీఆర్ హయాంలో జారీ అయిన గ్రూప్-1, 2, 3 నోటిఫికేషన్లు రద్దు చేసి పోస్టుల సంఖ్య పెంచుతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని గుర్తు చేశామన్నారు. ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని గవర్నర్‌కు చెప్పామని కేటీఆర్

# టౌన్ షిప్ ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు

**-కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ భూములు ఇచ్చిన నిర్వాసితులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి**
**-జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**




**తరంగాలు/వరంగల్ జిల్లా బ్యూరో :** కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ భూములు ఇచ్చిన నిర్వాసితులకు టౌన్ షిప్ ఏర్పాటుకు వేగవంతం గా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, భూ సేకరణ పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ కు భూముల అప్పజెప్పిన నిర్వాసితులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా పర్యటనలో ఆదేశించిన విధంగా టౌన్షిప్ ఏర్పాటు చేసి అందులో అవసరమైన మౌలిక సదుపాయాలైన పాఠశాల, కమ్యూనిటీ హాల్, ప్లే గ్రౌండ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేసి సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అదేవిధంగా మ్యాప్ లను కూడా సిద్ధం చేసి సమర్పించాలని ఇరిగేషన్, టిజిఐఐసి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆర్డీవో కృష్ణవేణి,టిజిఐఐసీ జోనల్ మేనేజర్ అజ్మీర స్వామి,ఈ ఈ సునీత, జిల్లా ఆర్ అండ్ బి అధికారి జితేందర్ రెడ్డి నటరాజ్, గీసుకొండ తహసీల్దార్లు రియాజుద్దీన్, సంగెం తహసీల్దార్ రాజ్ కుమార్ ఇరిగేషన్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పహాడ్ లో సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యల చిత్ర పటాలకు పాలాభిషేకం




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** ఏక కాలంలో రైతు రుణ మాఫీ చేసిన సిఎం రేవంత్ రెడ్డికి మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకి తాజా మాజీ సర్పంచ్ సుబ్బూరు వెంకటేశ్వర్లుతో కలిసి పాలాభిషేకం చేసిన ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ సమావేశంలో భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రైతులకు ఏక కాలంలో 2 లక్షల పంట రుణ మాఫీ చేసిన సిఎం రేవంత్ రెడ్డికి మరియు నియోజకవర్గ ప్రజలకు అండగా నిలిచే బడుగు బలహీనవర్గాల నాయకుడు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లె పహాడ్ గ్రామంలో వారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ కి శనివారం రోజు వారి నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి .

# రైతులకు ధరణి సంబంధిత సమస్యలు పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** జిల్లాలోని రైతులకు ఇబ్బంది లేకుండా ధరణి సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ధరణి సహాయ కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ధరణి సహాయ కేంద్రమును శనివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫిర్యాదు దరఖాస్తు నమోదు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వారం ప్రజావాణిలో భూ వివాదాలకు సంబంధించి, ధరణి సంబంధిత సమస్యల పైనే ఎక్కువ మంది బాధితులు వస్తుండడంతో వాటిని పరిష్కారించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. కలెక్టరేట్ లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ధరణిలో తమ సమస్యలకు సంబంధించి రైతులు



దరఖాస్తు చేసుకునే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సహాయ కేంద్రం లో సమాచారం అందిస్తామని తెలిపారు. రైతు సమస్య ను తెలుసుకొని, దానికి ఏఏ పద్దతిలో అప్లై చేయాలి, ఏయే ఆధారాలను అందించాలనే విషయాన్ని సిబ్బంది వివరిస్తారు.అలాగే అప్లికేషన్ రిజెక్ట్ కాకుండా రైతులు ప్రతి చిన్న పనికి పదే పదే అధికారుల చుట్టూ తిరగకుండా ఈ విధానాన్ని అమలుచేస్తున్నామని చెప్పారు.మీ సేవా కేంద్రాల ద్వారా రైతులు సరైన నమూనా లో దరఖాస్తు చేసుకోకపోవడం, దరఖాస్తుకు సంబంధించి సరైన ఆధారాలను చూపించక పోవడం వలన అధికారులు పరిశీలన సమయంలో వాటిని తిర్కరిస్తున్నారని దీంతో రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి వస్తోందని, అందుకోసం దరఖాస్తు చేసే సమయంలోనే రైతులను సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్ లు ఉపయోగ పడుతాయని వివరించారు. ధరణి సహాయ కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉండేలా కంప్యూటర్ ఆపరేటర్ ను నియమించామని, అప్లై చేసుకునే విధానంతో పాటు, దరఖాస్తు చేసుకున్న తర్వాత అప్లికేషన్ల స్థితిగతులను ను కూడా తెలుసుకోవచ్చుని అన్నారు ఒకవేళ అప్లికేషన్ రిజెక్ట్ అయితే, ఎందుకు రిజెక్ట్ అయిందనే కారణం కూడా సిబ్బంది చెప్పుతారని కలెక్టర్ తెలిపారు.

# విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ విజ్ఞప్తి

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున విద్యుత్ శాఖ వారు విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో, పట్టణాల్లో మరియు వ్యవసాయ పొలాల మధ్య ఉన్న కరెంటు స్తంభాలు తాకరాదు. విద్యుత్ వినియోగదారులు వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు: 1)తడిసిన కరెంట్ స్థంబాలను ముట్టుకోరాదు. 2) తడిసిన చేతులతో స్టార్టర్లు కానీ మోటార్లు కానీ ముట్టుకోరాదు. 3)విద్యుత్ లైన్ కు తగులుచున్న చెట్లను ముట్టుకోరాదు. 4)విద్యుత్ లైన్ కు చెట్టు కొమ్మలు తగిలితే సంబంధిత అధికారికి తెలియచేయవలెను. 5)పార్కులలో గాని స్టేడియంలో గాని విద్యుత్ స్తంభాలు ముట్టుకోరాదు. 6)ఇంట్లో ఉన్న స్విచ్ బోర్డు లను తడి చేతులతో ముట్టుకోరాదు. 7)బయట పెట్టిన లైట్లు నీటితో తడవకుండా చూసుకోవాలి. 8)కరెంటు కు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదు. 9)చిన్న పిల్లలను కరెంటు వస్తువుల వద్దకు రాకుండా చూసుకోవాలి. 10)క్వార్టర్ లలో ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు. 11)గాలి,దుమారం,వర్షం వలన తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదు. 12)ఇంట్లో ఉన్న వాటర్ హీటర్ యొక్క స్విచ్ ఆఫ్ చేసి ప్లగ్ తీసిన తర్వాతనే నీళ్లు పెట్టిన వస్తువును ముట్టవలెను. 13)ఉరుములు మెరుపులతో వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తీసివేయవలెను. 14)వర్షం పడుచున్నప్పుడు టీవీ,ఫ్రిడ్జ్ మరియు కంప్యూటర్ ల యొక్క స్విచ్ లను ఆఫ్ చేయవలెను, లేనిచో వైర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం ఉంటుంది. 15)కరెంటు లైన్ క్రింద సెల్ ఫోన్ మాట్లాడకూడదు. 16)ఇంట్లోకి వచ్చే సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి జేఎల్ఎం, ఎఎల్ఎం, ఎల్ఎం లేదా ఏఈ దృష్టికి తీసుకెల్లాలి అని మండల విద్యుత్ శాఖ అధికారి ప్రభాకర్ రెడ్డి పత్రికలకు తెలిపారు.


## ఆనారోగ్యానికీ గురైన కుమ్మరి కుంట్ల సంతోష్ ని దాతలు ఆదుకోవాంటున్న కుటుంబ సభ్యులు




**తరంగాలు ,ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల పరిధిలోని కొరటికల్ గ్రామానికి చెందిన కుమ్మరికుంట్ల సంతోష్ ఆరోగ్యం బాగలేక హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు . ఈ సందర్భంగా కుమ్మరికుంట్ల సంతోష్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం సంతోష్ ఆరోగ్యం బాగా క్షిణించిందని మెరుగైన వైద్యం కోసం డబ్బులు బాగా ఖర్చు అవుతున్నాయని పెద్ద మనసు చేసుకొని దాతలు ఆర్థిక సహాయం చేయాలని చేతులెత్తి మొక్కారు . ఎవరైనా దాతలు అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వారి 6304392743 నెంబర్ కి ఫోన్ పే , గూగుల్ పే నెంబర్ కి డబ్బులు పంపించగలరని విజ్ఞప్తి చేశారు . కుమ్మరికుంట్ల సంతోష్ కి తాజా మాజీ ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ , మురారిశెట్టి సురేష్ గుప్తా తదితరులు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా నిలిచారు .

## బూడిద బిక్షమయ్య గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు


**-ప్రముఖ పారిశ్రామిక వేత్త తొర్ర విష్ణు**
**-బిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి**





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త , జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తొర్ర విష్ణు హైదరాబాద్ లో మాజీ శాసన సభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా తొర్ర విష్ణు మాట్లాడుతూ భగవంతుడు మీకు ఆయూ ఆరోగ్యాలు ఇవ్వాలని ఇంకా మీరు ఉన్నత పదవులు చేపట్టాలని , పేద ప్రజలకు కొండంత అండగా నిలబడాలని కోరుకున్నారు .ఆత్మకూరు(ఎం)మండల బిఆర్ఎస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈమె వెంటా మండల మహిళ నాయకురాలులూ ఉన్నారు.

## మహిళ కమీషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నెరేళ్ల శారదా గౌడ్ ని సత్కరించిన గౌడ కంఠం జాతీయ మాస పత్రిక ఎడిటర్ నోముల సిద్దూ గౌడ్



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన గౌడ కంఠమ్ జాతీయ మాస పత్రిక ఎడిటర్ నోముల సిద్దూ గౌడ్ హైదరాబాద్ లో మహిళా కమిషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన నెరేళ్ల శారదా గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా నోముల సిద్దూ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు పెద్ద పీట వేయాలని మహిళా కమిషన్ మహిళలకు రక్షణ కవచం లాగా అండగా ఉండాలని కోరారు .

## వేం నరేందర్ రెడ్డిని కలిసిన టెస్కాబ్ చైర్మన్ మార్నేని



**తరంగాలు/హైదారాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్న సందర్భంగా హైదరబాద్ లో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి**
**-సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర**



**తరంగాల/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా సత్తుపల్లి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు వరదల నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచించారు. చిన్న పిల్లలను బయటకు వెళ్లకుండా చూడాలని. రైతులు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు జాగ్రత్త వహించాలని,లోతట్టు ప్రాంతాలు శిథిలావస్థ ఇళ్లలోని వారిని సురక్షిత ప్రాంతాలకుగానీ పునరావాస కేంద్రాలకుగానీ అధికారులు తరలించి వారికి భోజన సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇళ్ళ నుండి బయటకు రావొద్దని సూచించారు. సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పత్రికా ప్రకటనలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు.

జాతీయ దిన పత్రిక తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# పంట రుణాల చెక్కులు పంపిణీ





**-41 మంది రైతులకు 25 లక్షల 86 వేల రూపాయల చెక్కులు అందజేసిన -టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ లో భాగంగా ఎఫ్ ఎస్ సి ఎస్ నందనం సొసైటీ పరిధిలోని రుణ మాఫీ అయిన పలు గ్రామాలకు చెందిన 41 మంది రైతులకు 25 లక్షల 86 వేల రూపాయల కొత్త పంట రుణాలను తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు పంట రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా టెస్కాబ్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు కు బ్యాంకు అధికారులు పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందనం సొసైటీ వైస్ చైర్మన్ చందర్ రావు,సొసైటీ డైరెక్టర్లు బుచ్చి రెడ్డి,పద్మ, ఎలెంద్ర, కుమార్, సంపత్ రావు,బుచ్చి రెడ్డి,రైతులు,బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ డాక్టర్లు ఆర్ఎంపీ పిఎంపిలకు వ్యతిరేకంగా మాట్లాడటాన్ని ఖండించిన సుశ్రుత గ్రామీణ వైద్యులు



**విశ్వంభర ,ఆత్మకూరు(ఎం)జూలై 20 :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పి ఎస్ గార్డెన్ లో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ , మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య మాట్లాడుతూ అర్హత లేని ఆర్ ఎం పి , పి ఎం పి , గ్రామీణ వైద్యులపై అక్కసుతో ఐ ఎం ఏ డాక్టర్లు మాకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న మాటలను తీవ్రంగా ఖండించారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , క్యాబినేట్ మంత్రులు , శాసన సభ్యులు , శాసన మండలి సభ్యులు మాపై ప్రేమతో మేము ప్రజలకు అందించే సేవలను గుర్తించి మాకు శిక్షణ ఇచ్చి గుర్తింపు పత్రాలు ఇస్తామని ముందుకు వచ్చిన సందర్భంలో వాళ్ళకి ఏమి అర్హత ఉంది అని వాళ్ళకి ప్రభుత్వం సర్టిఫికెట్ ఇవ్వొద్దు అని చెప్పడానికి వీళ్ళు ఎవరు అని ప్రభుత్వాన్నే దిక్కరిస్తున్న వీళ్ళ పైన ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు . నిత్యం గ్రామాలల్లో గ్రామీణ వైద్యులు డబ్బులు ఇచ్చిన ఇయ్యకున్న మానవత్వ హృదయంతో వారికి వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులపై ఇంత కక్ష పూరితంగా వ్యవరిస్తున్న ఐ ఎం ఏ డాక్టర్ల పద్ధతి మార్చుకోవాలని డిమాండ్ చేశారు . గ్రామాలల్లో మీ కుటుంబ సభ్యులకు , మీ బంధువులకు ఇంటికి వచ్చి వైద్య సేవలు అందించే గ్రామీణ వైద్యుల కడుపు మీద కొట్టోద్దు అని గ్రామీణ వైద్యుల కుటుంబాలను రోడ్డున పడేయొద్దు అని వాళ్ళ ఉసురు పోసుకోవొద్దు అని అన్నారు . ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల గౌరవ అధ్యక్షుడు బి ఎల్ నారాయణ గౌడ్, సభ్యులు ప్రసాద్ , రవి కిరణ్ , అంజిరెడ్డి , అచ్చయ్య , ఉపేందర్ , లక్ష్మణ్ , మల్లేష్ , ఎల్లారెడ్డి , నరేందర్ తదితరులు పాల్గొన్నారు .

## ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్





**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం పెద్దతండ గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాలలో శనివారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుస్తాపూర్ మాజీ ఎంపిటిసి ధనావత్ మోహన్ బాబు నాయక్, హెచ్ఎం మంజుల, ఉపాధ్యాయురాలు శ్రీదేవి, స్కూల్ చైర్మన్ తేజవత్ సరోజ, స్రవంతి నరేష్, గ్రామస్తులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్ భవన్ ముందు కెటిఆర్ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**- ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రాజ్ భవన్ లో కేటీఆర్ మాట్లాడిన మాటలపై తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు గవర్నర్ ను కలవడానికి సిగ్గుండాలన్నారు. అసలు గవర్నర్ వ్యవస్థ పై బీఆర్ఎస్ నాయకులకు నమ్మకం ఉందా అని ప్రశ్నించారు? అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ను అనేక విధాలుగా కేసీఆర్ అవమానించారని మండిపడ్డారు. రాజ్ భవన్ గేటు కూడా దాటకుండా గవర్నర్ ను అనేకసార్లు అగౌరవ పర్చారని. అలాంటి బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు రాజ్యాంగాన్ని రక్షించాలని గవర్నర్ ఆశ్రయించడం సిగ్గు చేటన్నారు. తెలంగాణలో రాజ్యాంగంపై దాడి జరుగుతుందని బీఆర్ఎస్ నేతలంటున్నారని. తెలంగాణలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాకుండా కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలు చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు.? రాజ్యాంగానికి మాత్రం విలువ ఇవ్వకుండా నియంతృత్వ పాలన చేసింది కాదా అని అన్నారు. రాజ్యాంగాన్ని ఖననం చేసింది కల్వకుంట్ల కుటుంబం కాదా అని మండిపడ్డారు. ఫిరాయింపులకు పాల్పడుతున్నారని రాజ్ భవన్ ముందు కేటీఆర్ గొంతు చించుకుంటున్నారని,పదేళ్ల పాటు ఆయన గొంతు ఎందుకు మూగబోయిందన్నారు. తెలంగాణలో ప్రతిపక్షాలే లేకుండా కేసీఆర్ చేయడానికి ప్రయత్నించినప్పుడు కేటీఆర్ మౌనవ్రతం పాటించారా అన్నారు.? ఫిరాయింపులపై కు ఫిర్యాదు చేయడానికి కేటీఆర్ కు సిగ్గు ఉందా ?ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఒక పార్టీలో గెలిచిన ఎమ్మెల్యేలను మంత్రులు అదే రాజ్ భవన్ లో ప్రమాణం చేయించినప్పుడు రాజ్యాంగం గుర్తుకు రాలేదా అన్నారు. ప్రొటోకాల్ గురించి కేటీఆర్ తెగ గింజుకుంటున్నాడని మీరు అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ విషయంలో కూడా ప్రొటోకాల్ పాటించలేదన్నారు. అధికార మదంతో ఆ నాడు విర్రవీగి ఈ నాడు రాజ్ భవన్ గేట్ ముందు హాహాకారాలు చేస్తున్నారని. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎంపీలను కనీసం సెక్రటేరియట్ లోకి కూడా అనుమతివ్వకుండా అడ్డుకున్న చరిత్ర మీదన్నారు. హైదరాబాద్ లో భయానక వాతావరణాన్ని ప్రభుత్వం సృష్టించిందని కేటీఆర్ అంటున్నారని. అధికారం పోగానే హైదరాబాద్ ఇమేజ్ ను డ్యామేజ్ చేయడానికి కేటీఆర్ కుట్రలు చేస్తున్నారన్నారు. హైదరాబాద్ ప్రశాంతంగా ఉంది. నగర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేవని. నిరుద్యోగుల డిమాండ్ల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. పదేళ్లలో నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగులను రోడ్ల మీదకు తీసుకువచ్చింది మీరు కాదా ? అని ప్రశ్నించారు. రైతులకు బేడీలు వేసిన చరిత్ర మీ కేసీఆర్ ది అన్నారు. రుణమాఫీతో రైతులంతా సంతోషంగా ఉంటే కల్వకుంట్ల మాత్రం కడుపులో కుట్రలతో రగిలిపోతుందన్నారు. గవర్నర్ దగ్గరకు పోయినా రాష్ట్రపతి దగ్గరికి పోయినా బీఆర్ఎస్ నాయకుల తప్పుడు ప్రచారానికి స్పందన ఉండదన్నారు. తెలంగాణ ఇమేజ్ ను దెబ్బతీయడానికి కల్వకుంట్ల చేస్తున్న కుట్రలు ఫలించవని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.

# జాతీయ ఓబిసీ 9వ మహాసభ విజవంతం చేద్దాం

**-బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆరేగంటి నాగరాజు గౌడ్**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** కాకతీయ యూనివర్సిటీ వద్ద అఖిల భారత జాతీయ ఓబీసీ 9వ మహాసభ కరపత్రాన్ని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరేగంటి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం రోజు విడుదల చేశారు. ఈ సందర్బంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ...బీసీ కులగణన చెపట్టే వరకు బీసీలంతా ఉద్యమించాలి. మానవ సమాజానికి నాటి నాగరిక యుగం నుండి నేటి ఆధునిక యుగం వరకు బీసీ ఉత్పత్తి కులాల సాంస్కృతిక, శ్రమ జీవితం నుండే ఎన్నో అద్భుతాలు ఈ నేలపై అవిష్కృతం అయ్యాయి అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. కానీ నేడు ఈ ప్రజాస్వామ్య దేశంలో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి 60% ఉన్న బీసీ ఉత్పత్తి కులాలకు రాజ్యాధికార వాటా దక్కటంలో అసంతృప్తి వ్యక్తం అవుతుంది. బీసీ ఉత్పత్తి కులాలకు రాజకీయ చైతన్యం వైపు అడుగులు వెయ్యనంత కాలం, ఈ దేశంలో అర శాతం ఉన్న అగ్ర కులాలు మాత్రమే ఈ దేశాన్ని పాలిస్తాయి. బీసీల జనాభా లెక్కలు తేల్చితే రాజకీయ రిజర్వేషల్లో వాటాల కల్పన జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు తక్షణమే బీసీ కుల గణన చేపట్టి బీసీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలనే బీసీ సంక్షేమ సంఘం పోరాడుతుంది. ఈ మహత్తర పోరాటానికి బిసి కులాలు రాజకీయ చైతన్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తడి తెచ్చేందుకు ఆగస్టు 7వ తేదీ రోజున పంజాబ్ లోని అమృతసర్ పట్టణంలో “అఖిల భారత జాతీయ ఓబీసీ 9వ మహాసభ” నిర్వహిస్తున్నామని, ఈ మహాసభ కు వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి బీసీ విద్యార్థులు, బీసీ యువత పెద్ద ఎత్తులో తరలి వచ్చి ఈ సభను విజవంతం చెయ్యాలని నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు . బీసీల కులగణన లెక్కలు తెలేవరకు నిష్క్రమణ లేని పోరాటానికి సిద్ధం అవ్వలాని,అసలు బీసీల సామాజిక, రాజకీయ,ఆర్థిక రంగాలలో వెనుకబాటు తనాన్ని నిర్మూలించాలి. బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్లాస్ అని మనని ఎప్పటికీ వెనుకకి నెట్టేస్తున్నారు బీసీ లంటే బిగ్గెస్ట్ క్యాస్ట్,బ్రిలియంట్ కాస్ట్,బెస్ట్ క్యాస్ట్ అని చాటిచెబుదాం,బీసీ ఉద్యమాన్ని దేశమంతా విస్తరిద్దాం ఢిల్లీ కోట మీద బీసీ జెండా ఎగురవేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ బాధ్యులు నరేష్,రమేష్,సురేష్,నాగార్జున,శ్రీ శైలం, సాయి, శ్రీకాంత్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సహాయం

**-రమేష్ భౌతిక దేహానికి నివాళులర్పించిన పి.ఏ.సి.ఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా**



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ధోనికెల రమేష్ (38) లివర్ ప్రాబ్లమ్ తో చికిత్స పొందుతూ ఎంజీఎం లో మృతి చెందాడు .విషయం తెలుసుకున్న వర్ధన్నపేట పి.ఏ.సి.ఎస్ చైర్మన్ కౌడగాని రాజేష్ ఖన్నా రమేష్ భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, 4000వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దమనిషి యాదగిరి, రాజేంద్రప్రసాద్, కారోబార్ బాబు, వెంకన్న, కుమారస్వామి, రమేష్, బచ్చయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.


## జన్మదినోత్సవం రోజు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులు అందుకున్న బూడిద బిక్షమయ్య గౌడ్

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ జన్మదినోత్సవం సందర్భంగా వారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు అందుకున్నారు. వీరితోపాటు మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ లు పాల్గొన్నారు.



## నిరుద్యోగ సమస్య పై గవర్నర్ కి వినతిపత్రం

**-బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం**



**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :** నిరుద్యోగ సమస్య పై గవర్నర్ కి వినతి పత్రం అందజేసిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యువ మోర్చ ప్రబారి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు మరియు యువమోర్చా రాష్ట్ర కమిటీ

# బ్యాంక్ సిబ్బంది రైతులకు సహకరించాలి

-ఇతర అప్పులకింద డబ్బులను తీసుకోవద్దు
-రుణమాఫీ కానీ రైతుల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలి
-రుణమాఫీ అమలుపై అధికారులతో టెస్కాబ్ చైర్మన్ మార్నేని సమీక్ష సమావేశం




**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:**
ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతులకు బ్యాంక్ సిబ్బంది సహకరించాలని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు ఆదేశించారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ అమలు తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సూచనల మేరకు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సహకార సంఘాల అధికారులతో,బ్యాంక్ మేనేజర్లతో,సూపర్ వైజర్లతో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మార్నెనీ రవీందర్ రావు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఆర్థికస్థితిని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ కార్యకలాపాలకు స్థిరంగా ఉండే విధంగా ప్రభుత్వం రైతుల కోసం ఋణ మాఫీ అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు.రుణ మాఫీ ద్వారా రైతులకు చేరినటువంటి డబ్బులను త్వరగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతుల బ్యాంకు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ అయ్యాక రైతుల నుండి ఇతర అప్పులకింద డబ్బులను తీసుకోవద్దు.రుణ మాఫీ కాని రైతుల ఎవరైతే ఉన్నారో వారికి ఎందుకు కాలేదు అనే కారణం తెలుసుకొని సమస్యను వెంటనే పరిష్కరించి రుణ మాఫీ అయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి.ఋణం మంజూరు చేయు క్రమంలో రైతులకు లబ్ధి చేకూరే విధంగా సోషల్ సెక్యూరిటీ స్కీం అయినా పి ఎం జె బి వై, పి ఎం ఎస్ బి వై నందు నమోదు అయ్యేలా చూడాలన్నారు.ఈ రుణ మాఫీ ప్రక్రియ పూర్తి స్థాయిలో రైతులకు చేరేలా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఈఓ వజీర్ సుల్తాన్, జీఎం ఉషా శ్రీ, డిజీఎం అశోక్, ఎజీఎం లు మధు, స్రవంతి, కృష్ణమోహన్,గంప స్రవంతి,రాజు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆరూరి రమేష్ పరామర్శ



**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**



వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 14 వ డివిజన్ పరిధిలోని ఎనుమాముల ప్రాంతానికి చెందిన బిజెపి నాయకురాలు నాగనబోయిన మాధవి ఇటీవల కిడ్నీ సంబంధిత ఆపరేషన్ చేసుకొని హాస్పటల్ నుండి ఇంటికి వచ్చిన సందర్భంగా బిజెపి నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.అనంతరం ఎస్ఆర్ నగర్ ప్రాంతానికి చెందిన బిజెపి నాయకులు మంతెన శ్రీనివాస్, చిరంజీవి తల్లి గారైన మంతెన శోభ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని బిజెపి నాయకులు, వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వీరి వెంట కాజీపేట దర్గా పిఎసిఎస్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, ముదుసు నరసింహ,14 వ డివిజన్ బీజేపి అధ్యక్షులు కొంతకొండ రాజు, ఉప్పునూతల రాజు, మల్లయ్య భాస్కర్, సాంబయ్య, తదితరులు ఉన్నారు.

## జంగా రాఘవరెడ్డిని సన్మానించిన హనుమకొండ టీ ఎన్ జీ ఓస్



**తరంగాలు/హైదారాబాద్:**
హైదరాబాద్ లోని తెలంగాణ స్టేట్ ఆయిల్ సీడ్స్ ,గ్రోవర్స్ ఫెడరేషన్ కార్యాలయంలో నూతనంగా రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన జంగా రాఘవ రెడ్డిని హనుమకొండ జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీ ఎన్ జీ ఓస్ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రైతాంగానికి అండగా నిలబడమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాకు రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ గా అవకాశం ఇచ్చారు.దేశానికి అన్నం పెట్టే రైతన్నల రుణం తీర్చుకునేందుకు రైతు బిడ్డగా నాకు సేవా చేసే అవకాశం వచ్చింది అని అన్నారు.ఉద్యోగులకు ఎలాంటి సమస్యా వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని,అనునిత్యం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.ఆకుల రాజేందర్ మాట్లాడుతూ రైతు బిడ్డ జంగా రాఘవ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ అభివృద్ధి పథంలో నడుస్తూ రైతులకు సరైన న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య,కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్, మొయిజ్,లక్ష్మి ప్రసాద్,రాజేష్ ఖన్నా,రియాజ్,నాగరాజు, సదయ్య,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి





**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హనుమకొండ కిషన్ పుర శ్రీ చైతన్య పాఠశాలలో పాఠశాల హౌస్ ఎన్నికలు నిర్వహించారు హెడ్ బాయ్,హెడ్ గర్ల్,డిప్యూటీ హెడ్ బాయ్,డిప్యూటీ హెడ్ గర్ల్,అలాగే కింగ్స్,మోఘల్స్,ఫారోస్,సీజర్స్ అనే హౌసులకి కెప్టెన్లు,వైస్ కెప్టెన్లను విద్యార్థులు ఎన్నుకొన్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీమ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎన్నికల హక్కులపై వారికి అవగాహన కల్పించడం,విద్యార్థులకు పాఠశాల కార్యకలాపాల ద్వారా వారిని నిమగ్నం చేయడం ఎన్నికల ప్రక్రియతో వారికి సుపరిచితమైన అనుభవాన్ని అందించడము,ఈ ఎన్నికల యొక్క ప్రధాన ఉద్దేశం అని అన్నారు.ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాయకత్వ లక్షణాలు, విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించడానికి అలాగే విద్యార్థుల్లో ఉండేటువంటి సునిషిత పరిశీలన శక్తిని పరిశీలించడానికి ఈ ఎన్నికలు ఉపయోగపడతాయని అలాగే ఎన్నికల వ్యవస్థ ఏ విధంగా ఉంటుంది ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు, వారి యొక్క పరిశీలన అనే అంశాల పైన విద్యార్థులకు అవగాహన కలిగించడానికి ఈ ఎన్నికలను నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్,డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్,ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి, జోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ సీమ అకాడమిక్ డీన్ ప్రవీణ్,సి బ్యాచ్ ఇంచార్జ్ చంద్రకాంత్, ప్రైమరీ ఇంచార్జ్ ప్రణీత విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చింతల్ లోని 36 డివిజన్లో అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమం



**వరంగల్ టౌన్ తరంగాలు**



వరంగల్ నగరంలోని చింతల్ 36 డివిజన్లో శనివారం అమ్మ మాట - అంగన్వాడీ బాట' కార్యక్రమం స్థానిక ఐసీడీఎస్ సూపర్వైజర్ ఆదేశాల మేరకు వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం సుల్తానా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. 2 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ఆలాగే పూర్వ ప్రాథమిక విద్య ప్రత్యేకత గురించి ప్రజలకు వివరించడం జరిగింది. అంగన్వాడీ కేంద్రంలో నర్సరీ తరగతులు నిర్వహించటం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. దీనికి ముందు చింతల్ లో ర్యాలీ కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో, అంగన్వాడీ టీచర్ జి సునీత, శ్రీలత రాధిక కోమల శ్రీమతి దేవి పద్మ నిర్మల అంజనమ్మ సువర్ణ నాజినీన్ బేగం, పిల్లలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సెక్రటరీ గా పదోన్నతి పొందిన డి ఎస్ వెంకన్న కు అభినందనలు



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
ట్రైబల్ వెల్ఫేర్ గురుకులంలో డిప్యూటీ సెక్రటరీ గా పదోన్నతి పొందిన డి ఎస్ వెంకన్న కు అభినందనలు తెలిపిన విద్యార్థి సంఘ నాయకులు శనివారం రోజు హన్మకొండ ఆర్ సి ఓ కార్యాలయంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సంధర్బంగా టీజీవిపి రాష్ట్ర కార్యదర్శి మేడ రంజిత్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్, బీఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాజేందర్ మాట్లాడుతూ... డి ఎస్ వెంకన్న ఎకనామిక్స్ సబ్జెక్టు లెక్చరర్ గా ఉద్యోగం పొంది మొదటగా విశాఖపట్నం గిరిజన ప్రాంతంలో పనిచేసి,భద్రాచలం లో లెక్చరర్ గా పూర్తిగా ఆదివాసులతో సావాసం చేసి,తిరిగి పదోన్నతి పొంది అశోక్ నగర్ బాయ్స్ గురుకులం లో ప్రిన్సిపాల్ గా చేసి కురవి గర్ల్స్ గురుకులంలో చేసి మహబూబాబాద్ లో అమ్మాయిలను చదివించడం లో ముందు వరసలో ఉండి ఎందరో లంబాడి విద్యార్థినిలకు అవకాశాలు కల్పించి చదవడానికి పొత్సహించడం జరిగింది.ఈ విషయం గవర్నమెంట్ దృష్టిలో పడి మరో సారి పదోన్నతి కల్పించి ఫ్రీ ఎగ్జామ్ ట్రైనింగ్ సెంటర్లో లో ప్రమోషన్ కల్పించినారు.ఆ పోస్ట్ తో ఎంతో మంది గిరిజన విద్యార్థులకు జాబ్ ట్రైనింగ్ ఇప్పించడం తో చాలా మంది విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగం సాధించినారు వరంగల్ అండ్ కరీంనగర్ ఆర్ సి ఓ బాధ్యతలు చేపట్టి వెనుక బడిన వర్గాల పేద విద్యార్థిని విద్యార్థులకు అదే విధంగా తనదైన శైలిలో పేద విద్యార్థులకు అందించిన సేవలను గుర్తించి ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటి సెక్రటరీ గా ప్రమోషన్ వచ్చినందుకు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అభినందనలు తెలుపడం జరిగింది

# జీతాలు రాకపోవడంతో గ్రామ పంచాయతీ కార్మికుల బీక్షాటన







-ఎంపీడీఓ కార్యాలయం నుంచి ప్రారంభం

**తరంగాలు ,ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం రోజు ఎంపీడీఓ ఆఫీసు నుండి గ్రామంలో వివిధ దుకాణ సముదాయాల ముందు జీతాలు రాక కుటుంబం గడవటానికి బీక్షాటన చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు సుధాకర్, మహిళ కన్వీనర్ పోట్ట యాదమ్మ, మండల గౌరవ అధ్యక్షుడు నోముల స్వామి, మండల అధ్యక్షుడు కూరెళ్ళ కిష్టయ్య, కార్యదర్శి జ్ఞానేశ్వర్,ఉపాధ్యక్షుడు రాగటి శ్రీను, కోశాధికారి సూదగానీ రమేష్, కల్వల లక్ష్మయ్య, మేడ యాదయ్య, నర్సింహ చారి, కె సైదులు, పద్మ, భారతమ్మ, లక్ష్మమ్మ, లక్ష్మీ, లలిత, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## నీటి పారుదలశాఖ యూనియన్ జిల్లా అధ్యక్షునిగా బజ్జూరి రమణారెడ్డి ఎన్నిక



తరంగాలు /బోనకల్/
బోనకల్ సబ్ డివిజన్లో నీటి పారుదల శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూన్న బజ్జూరి రమణారెడ్డి జిల్లా యూనియన్ లో అంచ లంచలుగా ఎదుగుతూ శనివారం జరిగిన జిల్లా ఇరిగేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షునిగా బజ్జూరి రమణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అబ్దుల్ హాసన్,ఎలక్షన్ ఆఫీసర్ చుంచు వీరనారాయణ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల యొక్క సమస్యలపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ చురుకైన వ్యక్తిగా మండలంతో పాటు,జిల్లాలో ఉన్న నీటి పారుదల శాఖ ఉద్యోగులు పక్షాన అండగా నిలవనున్నట్లు ఆయన తెలిపారు.రమణా రెడ్డి ఎన్నిక పట్ల బోనకల్ సబ్ డివిజన్ డిఈ వెంకటేశ్వర్లు,ఏఈఈ కూరపాటి రాజేష్,ఆఫీస్ సిబ్బంది,మండలంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు,పలువురు రైతులు రమణారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# అంతరరాష్ట్ర గంజాయి ముఠా అరెస్ట్





**-11,20,000/-రూపాయలు విలువ గంజాయి స్వాదినం**

**-వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ IPS**

తరంగాలు/తొర్రూర్
మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ ఎస్.ఐ జగదీష్ మరియు సిబ్బందితో తొర్రూరు శివారు దుబ్బ తండ దగ్గర ఉదయం 9 గంటల సమయాన వాహనాల తనిఖీ చేయుచుండగా, ఒక బొలెరో వాహనం అనుమానాస్పదంగా, స్పీడ్ గా వస్తుండగా అట్టి వాహనాన్ని ఆపడంతో, అందులోని నలుగురు (ఇద్దరు మగ• ఇద్దరు ఆడ మనుషులు) వ్యక్తులు పారిపోయేందుకు ప్రయత్నం చేయగా, వెంటనే వారిని అధువులోకి తీసుకొని వారి బొలెరో వాహనం చెక్ చేయగా, అందులో వెనకాల మూడు ప్లాస్టిక్ సంచులలో నిండా 33 ప్యాకెట్ల గంజాయి లభించింది.వెంటనే వారిని అదుపులోకి తీసుకొని వారిని విచారించగా,గత కొంతకాలంగా ప్రభుత్వ నిషేదిత గంజాయి వ్యాపారం చేస్తున్నాట్టు,తరుచుగా ఒరిస్సా నుండి తీసుకుని వచ్చి తెలంగాణ హైదరాబాదులో అమ్ముకుంటామని, అదే మాదిరిగా ఈ రోజు కుడా గంజాయి ప్యాకెట్లను ఒడిస్సా నుండి తీసుకొని రాజమండ్రి విజయవాడ, కోదాడ సూర్యాపేట దంతాలపల్లి మీదుగా హైదరాబాద్ కు వెళ్తుండగా పట్టుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. వీరి వద్ద మొత్తం గంజాయి సుమారుగా 60 kg లు విలువ సుమారుగా . 11,20,000/- రూపాయలు(Per Kg 20000/-) ఉంటుంది. గంజాయి తరలించుటకు వాడిన Bollero Turbo Bearing No: AP39+3761 ను మరియు 4 మొబైల్ ఫోన్ లను స్వాదినపర్చుకొని నిందితులను రిమాండు కు తరలించడం జరిగింది.చాకచక్యం గా వ్యవహరించిన గంజాయి నిందితులని పట్టుకున్న ఎస్.ఐ జగదీష్ మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించడం జరిగింది.మీడియా సమావేశంలో తొర్రుర్ సీఐ సంజీవ, ఎస్.ఐ జగదీష్, దంతాలపల్లి ఎస్.ఐ రాజు, ఎస్.ఐ క్రాంతి కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పాము కరిచిన మహిళకు ప్రభుత్వాసుపత్రిలో వైద్యం కరువు





**-పేషెంట్లను లెక్కచేయకుండా మాట్లాడుతున్న డాక్టర్ల వైఖరి ముచ్చట్లకు పరిమితమైన డాక్టర్లు**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
ఖమ్మం ప్రధాన ఆసుపత్రిలో పాము కరిచిన మహిళకు వైద్యం కరువైంది. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం రూరల్ మండలం వెంకటగిరి గ్రామానికి చెందిన బి.వెంకటమ్మ (70) సం" కూలి పనిలో భాగంగా పొలంలో పనికి వెళితే పాము కాటు వేసింది దీంతో హుటాహుటిన కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళితే ఒపి రాయడానికి సుమారు 15 నిమిషాలు ఆ తరువాత మళ్ళీ లోపలికి వెళితే టెస్టు చేయించుకొని రండి అంటూ ఆ తరువాత ఫైల్ తీసుకొని రండి అంటూ టైం వేస్ట్ చేస్తూ ముగ్గురు డాక్టర్లు ఒకే చోట కూర్చొని నవ్వుతూ ముచ్చట్లు పెట్టుకుంటూ జోకులు వేసుకుంటూ నవ్వుతున్న వైనం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో కనిపించింది.కనీసం పాము కరిచి నడవలేని స్థితిలో ఉన్న మహిళను కుర్చీ లోంచి లేచి వచ్చి చూడరా మేడం అని అడిగితే అరవకండి అంటూ దురుసుగా సమాధానం చెబుతున్నారు డాక్టర్లు. ఇట్లాంటి పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మంచి వైద్యం అందించాల్సిన వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో నిరుపేద ప్రజలకు వైద్యం అందే పరిస్థితులు కనిపించడం లేదు..నిర్ణీత సమయానికి ఉదయం రావాల్సిన వైద్య సిబ్బంది తమకు నచ్చిన సమయానికి వస్తూ మధ్యాహ్నం లోపే ఇంటిదారి పడుతున్నారని రోగులు ఆరోపిస్తున్నారు.ఈ సందర్భంగా బాధితురాలు వెంకటమ్మ మాట్లాడుతూ ముగ్గురు మంత్రులు ఉన్న ఇలాకలో ఖమ్మం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో వైద్య సిబ్బంది పేషెంట్లపై వ్యవహరిస్తున్న తీరు నిర్లక్ష్యం సరైనది కాదని ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటూ వైద్యం కోసం వచ్చిన ప్రజలను బానిసలుగా చూడటం సరైనది కాదని దీనిపై జిల్లా వైద్యశాఖ తక్షణమే చర్యలు తీసుకొని పేషంట్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలని తన లాగా వేరొక పేషెంట్ కు ఇబ్బంది కలగకుండా చూడాలని జిల్లా అధికారులను, ముగ్గురు మంత్రులను కోరడం జరిగింది.

## జులైవాడ పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహం

**-అంబేద్కర్ భవన్ ముందు బిల్డింగ్ లోకి మార్చాలని గిరిజన సంఘాల డిమాండ్**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహం వరంగల్ ను అంబేద్కర్ భవన్ ముందు ఉన్న కొత్త బిల్డింగ్ లొకి మార్చాలని హన్మకొండ కలెక్టర్ గారిని కలిసి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో మెమొరాండం ఇచారు. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ గిరిజన రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోత్ భాస్కర్ నాయక్ లు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ పి ఏం హెచ్ బాలికల వసతి గృహం హనుమకొండ ,పి ఏం హెచ్ బాలికల వసతి గృహం వరంగల్ రెండు ఒకే క్యాంపస్ లొ నడుస్థున్నాయి, రెండూ హాస్టల్ భవనాల మధ్యలో కనీసం గోడ కుడ లేక పోవడం తొ ఎవరు ఏ హాస్టల్ విద్యార్థిని తెలుసుకోవడం చాలా కష్టం అవుతుంది.వీటిలో దాదాపుగా 500 మంది విద్యార్థినులు ఉంటూ విద్యనభ్యసిస్తూన్నారు. అందరు విద్యార్థినులు కాలేజీ పోవడానికి ఉదయం వీరందరు ఒకే సారి స్నానము,కాలకృత్యాలు తీర్చుకోవడానికి చాల ఇబ్బంది పడుతున్నారు.వీరికిసరిపడ నీళ్ళు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు, నీళ్ల దగ్గర, బాత్ రూమ్ దగ్గర గొడవలు అవుతున్నయి కావున అంబేద్కర్ భవన్ ఎదురుగా ఉన్నా గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ విభాగము వారు నిర్మించి ఉన్న కొత్త భవనం నందు పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహం జులై వాడ, వరంగల్ ను మార్చాలని కలెక్టర్ ను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో అరుణ్ నాయక్,శ్రీనివాస్ నాయక్,భాస్కర్ నాయక్,రోహిత్,ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు

## జీపు బోల్తా పడి పలువురికి గాయాలు





తరంగాలు /సంగెం
నిత్యం రద్దీగా ఉండే వరంగల్ టు నెక్కొండ రోడ్ లో ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి అతివేగం, నిర్లక్ష్యం, మద్యం తాగి నడపడం వంటి కారణాలతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. ఈ రోడ్డు ప్రమాదాల కారణంగా ఎంతోమంది అమాయకులు ప్రాణాలను కోల్పోతున్నారు. అలా అని మరెందరో తీవ్ర గాయాల పాలై నరక వేదన అనుభవిస్తూ ఉన్నారు సంగెం మండలంలోని గుంటూరు పల్లి గ్రామంలో జీప్ బోల్తా పడి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రయాణికులతో నిండి ఉన్న ఒక జీపు అతివేగంతో వచ్చి అదుపుతప్పి ప్రమాదానికి గురి అయింది. ఈ రోడ్డు ప్రమాదంలో కొందరు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారని వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించాలని స్థానికులు అంటున్నారు.

# కార్పొరేషన్ ఉద్యోగ,కార్మికుల బదిలీలను ఆపాలి

**-ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు వేల్పుల సారంగపాణి**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగ,కార్మికుల బదిలీలను ఆపాలని శనివారం రోజు బాలసముద్రంలోని ఏ ఐ టి యూ సి కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా సమితి ఆధ్వర్యంలో వేల్పుల సారంగపాణి అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగినది.ఈ సమావేశంలో ఏ.ఐ.టి.యూ.సి, జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి జక్కురాజు గౌడ్ హాజరై మాట్లాడుతూ....రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న సఫాయి కార్మికులు,జవాన్స్, లైన్ మేన్స్, చైన్ మెన్లు,అటెండర్లు, ఉద్యోగ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల వారీగా బదిలిల పేరట తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని అదె విదంగా ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ లో ఎనబై శాతం ఉద్యోగ, కార్మికులుగా దళిత సామాజిక వర్గానికి చెందిన వారే ఉన్నారని ఇప్పటికీ కొన్ని ప్రాంతాలలో సఫాయి కార్మికులకు అద్దెకుఇండ్లు ఇవ్వని పరిస్థితులు కూడా ఉన్నాయని అందుకోసమే వీరి బదిలీ చేయడం వల్ల వీరి కుటుంబాలు అనేక ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఉందని ఈ బదిలీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని లేకుంటే అన్ని కార్మిక సంఘాలు,ఉద్యో కార్మికులను ఐక్యం చేసి రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేయడానికి కూడా వెనుకాడేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సమావేశంలో ఏఐటియుసి,కర్రె లక్ష్మణ్, బొట్టు బిక్షపతి,నాయకులు మాలోత్ శంకర్ నాయక్,మద్దెల శ్రీనివాస్,రవి తదిత నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో, లోతట్టు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి

ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి నీటి మట్టం శనివారం సాయంత్రం 4 గంటలకు 34.90 అడుగులకు చేరినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. భద్రాచలం నుండి 5 లక్షల 89 వేల 743 క్యూసెక్కుల నీరు విడుదల అవుతున్నట్లు చెప్పారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటికి రావొద్దని చెప్పారు. ఏదేని అత్యవసర సేవలకు 24 గంటలు పనిచేయు విధంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. భారీ వర్షాలు, గోదావరి వరద ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యవసర సేవలకు కొత్తగూడెం ఐ డి ఓ సి కార్యాలయంలో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కొత్తగూడెం కలెక్టరేట్ కంట్రోల్ రూం నెం. 08744-241950, వాట్సప్ నెంబరు 9392919743,కు మెసేజి కానీ వీడియో ద్వారా సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు.

## వర్షాలకు తీవ్ర బురద మయంగా మారిన ఆశాల పల్లె రోడ్డు



తరంగాలు /సంగెం

వర్షాకాలం కావడంతో ముమ్మరంగా వర్షాలు కురుస్తుండగా సంగెం మండలంలోని ఆశాలపల్లి గ్రామనికి చెందిన లింకు రోడ్డు పరిస్థితి చాలా అధ్వానంగా తయారయింది ఆశాలపల్లి గ్రామం నుండి కూచన గార్డెన్ బస్టాండ్ వరకు వెళ్లే రోడ్డు ఈ రోడ్డు వెడల్పు పనుల కారణంగా కాంట్రాక్టర్లు రెండు వైపులా మొరం పోయాగ తీవ్ర బురద మయంగా మారి పాదచారులకు, వాహనదారులకు చాలా ప్రమాదకరంగా మారిందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు వెంబడి ప్రయాణించేవారు రోజుకొక్కొరైన ప్రమాదానికి గురవుతున్నారని గ్రామ ప్రజలు భయపడుతూ చెబుతున్నారు ఇప్పటికైనా దీనికి సంబంధించిన అధికారులు కానీ, నాయకులు గాని స్పందించి ఈ రోడ్డు గుండా ప్రయాణించే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని ఈ గ్రామ వాసులు కోరుకుంటున్నారు.

## నివాస గృహాల ముందు చెరువును తలపిస్తున్న నీరు



తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రములోనీ బస్టాండ్ సమీపంలో గత రెండు రోజుల నుంచి వర్షము పడడం వలన రోడ్డుకు ఇరువైపులా గుంతల మయంగా ఏర్పడి నీరు చెరువును తలపిస్తుంది ఇక్కడ నివసించే ప్రజలు వర్షం పడితే చాలు రోడ్డు దాటటానికి ఇబ్బందికరంగా మారినది చిన్నపిల్లలు వృద్ధులు స్త్రీలు పురుషులు చాలా ఇబ్బంది పడుతున్నారు. పట్టించుకోని అధికారులు ఇకనైనా తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలి**
**-అధికారులు హెడ్ క్వార్టర్స్ లో అందుబాటులో ఉండాలి**
**-జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



తరంగాలున్యూస్ మహబూబాబాద్

శనివారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్స్, మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇరిగేషన్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయితీ రాజ్, సంబధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు సూచనల మేరకు అధికార యంత్రాంగం అప్రమత్తమై సిద్ధంగా ఉండాలని ఎలాంటి పరిస్థితులు ఐనా ఎదురుకొనేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు ,గ్రామాలు,పట్టణాల్లో పాత భవనాలు ఉంటే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, చెరువులు, కుంటలు, వాగులు, వల్ల ప్రవాహం, చెరువుల వద్ద నీటి మట్టం ఎప్పటికపుడు గమనిస్తూ ఉండాలనీ కలెక్టర్ సూచించారు, ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ బృందంలో రెవెన్యూ, పోలీస్, పంచాయితీ, మున్సిపల్ సిబ్బంది ఉంటారు ఏదైనా సమస్యలు ఉంటే వారు వెంటనే వెళ్ళి పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు,భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లో ఆస్తి, జంతు, ప్రాణ నష్టాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు,జిల్లాలో ఉన్న ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాల్లో పరిశుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, మహబూబాబాద్ ఆర్డిఓ అలివేలు, జడ్పీ సీఈఓ నర్మద, డిపిఓ హరిప్రసాద్, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి భాయి, వెల్ఫేర్ ఆఫీసర్స్ కలెక్టరేట్ ఏఒ వేంకట రమణ, సుపర్డెంట్స్ పవన్ కుమార్, భద్రకాళీ, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసిల్దార్స్ ,ఎంపీడిఓస్ తదితరులు పాల్గొన్నారు..

# బీరోలు గ్రామంలో కూలిన ఇల్లు

**-దామల్ల విజయకు గాయాలు, త్రుటిలో తప్పిన ప్రమాదం**
**-దామల్ల విజయను ఆదుకోండి**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం తిరుమల పాలెం :

గత నాలుగు ఐదు రోజుల నుండి ఎడతెరిపులేని వర్షాల కారణంగా ఖమ్మం జిల్లా తిరుమల పాలెం మండలం బీరోలు గ్రామంలో ఒక ఇల్లు కూలిపోయింది. తడిసిన ఇంట్లోనే దిక్కులేని స్థితిలో అనారోగ్యంతో ఏడుస్తూ కూర్చున్న ఆ మహిళను చూసి గ్రామస్తులు కంటనీరు పెడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి దామల్ల విజయకు ఆశ్రయం కల్పించాలని కోరుతున్నారు. బీరోలు గ్రామానికి చెందిన దామల్ల విజయ ఒంటరి మహిళ ,అనాథ, నిరుపేద కుటుంబానికి చెందిన ఈ వంటరి అనాథ మహిళ ఇల్లు అకాల వర్షాలు తుఫాను వలన శనివారం నాడు ఉదయం అకస్మాత్తుగా కూలింది, దీనితో పెను ప్రమాదం తప్పినట్లు అయింది. గత రెండు రోజుల నుండి వాంతులు విరోచనాలతో బాధపడుతున్న ఈ నిరుపేద మహిళ ఇంట్లోనే పడుకొని ఉంది. శనివారం ఉదయం గోడ కూలడంతో మట్టి పెల్లలు ఆమెపై పడినాయి పెద్ద ప్రమాదం తప్పి ప్రాణాపాయ స్థితి నుండి బయటపడింది, దిక్కు ముక్కు లేని మహిళను ప్రభుత్వ అధికారులు వెంటనే ఆదుకోవాలని, అధికారులు వచ్చి ఇంటిని మహిళని పరామర్శించి తనకు న్యాయం చేసి ఆర్థిక సాయం చేయాలని బీరోలు గ్రామ ప్రజలు ప్రభుత్వ అధికారులను స్థానిక మంత్రిని, స్పెషల్ ఆఫీసర్లను పంచాయతీ కార్యదర్శిని కోరారు. ఇంట్లో తినటానికి తిండి గింజలు లేవు అని, కట్టుకోవడానికి బట్టలు లేవని స్థితి, ఇల్లంతా తడిసి ముద్దయిపోయి సామాన్లని ఆగం అయిపోయాయి. ఆ మహిళలబోధిబోమని ఏడుస్తూ కూర్చుంది. ఆరోగ్యం బాగాలేక ఇంటి గోడ కూలీ వర్షంలో తడిసి తన ఇంట్లోనే కూర్చొని ఏడుస్తున్న ఆ మహిళను చూసి గ్రామస్తులందరూ కంటనీరు పెడుతున్నారు,మానవతవాదులు స్పందించి ఆ మహిళలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

## చిన్ననాటి స్నేహితులసహకారంతో ఆర్థిక సహాయం అందజేత



ప్రతినిధి1 భువనగిరి నియోజకవర్గం

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోనీ తుర్కపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఇటీవల రోడ్డుప్రమాదంలోమరణించినమాసంపల్లి పరుశురాం తుర్కపల్లి వాస్తవ్యులు తన స్నేహితులు ఆరూరు ప్రాథమిక ఉన్నత పాఠశాల 2003 2004 బ్యాచ్ క్లాస్ మేట్స్ అందరూ కలిసి పరామర్శించి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేశారు,వారి కుటుంబానికి ఏ ఆపద వచ్చిన అండగా ఉంటామని తెలియజేశారు.

## పార బట్టి పనిచేసిన మధిర టౌన్ ఎస్ఐ సంధ్య

**-అకాల వర్షాలకు రోడ్డుపై పడిన గుంటలను కంకర్తో స్వయంగా పూడుస్తున్న ఎస్ఐ సంధ్య**





తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా :

మధిరలో అకాల వర్షాలకు ప్రధాన రహదారులపై గుంటలపడి వాహనదారులు కిందపడి ప్రమాదాలకు గురవుతున్న సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు,మున్సిపాలిటీ వారు పట్టించుకోనప్పటికి మానవత్వంతో ఆలోచించి లా అండ్ ఆర్డర్ తో పాటు ప్రజల ప్రాణాలు కూడా ముఖ్యమే అని మానవత్వంతో ఆలోచించి వెంటనే కంకర్ ట్రాక్టర్ ను తెప్పించి ఎస్సై వెంట ఉండి పారాబట్టి రహదారిపై పడిన గుంటలను పూడిపించిన మధిర టౌన్ ఎస్ఐ సంధ్య పూడ్చారు.గత కొద్ది రోజులుగా తెలంగాణ ఆంధ్రాలో ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తుండటంతో మధుర ప్రధాన రహదారులపై గుంతలు పడటం ఆ గుంటల్లో నీరు నిల్వ ఉండటంతో కొంతమందికి ఆ గుంతలు కనిపించక ఆ గుంటల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ ఈ సంఘటన చూసిన మధిర టౌన్ ఎస్ఐ స్పందించి తన సిబ్బందితో వెంటనే మధిర- విజయవాడ ప్రధాన రహదారులపై పడిన గుంతలను కంకర్తో పూడిపించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సంఘటన చూసిన స్థానికులు శభాష్ ఎస్ఐ సంధ్య అంటూ పలువురు కొనియాడారు.వారి స్పందించిన తీరును ప్రయాణికులు పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు.

## జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలలో కొత్తగూడెం ఆర్డీవో మధు



తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు శనివారం వరద ప్రభావిత ప్రాంతాలైన గుమ్మడవెల్లి మరియు పెద్దవాగు పరిసర ప్రాంతాలను కొత్తగూడెం ఆర్డిఓ మధు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వరదల వల్ల దెబ్బతిన్న ఇల్లు మరియు వ్యవసాయ భూముల లో ఇసుక మేటలను పరిశీలించి వరదల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా సహాయం అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా దెబ్బతిన్న ఇల్లు 44 పాక్షికంగా దెబ్బతిన్న ఇల్లు 21 కచ్చా ఇల్లు 3 మరియు పశువుల కొట్టాలు 42 గుర్తించామని తెలిపారు. పూర్తిగా దెబ్బతిన్న గుడిసెలకు 4100 రూపాయలు, పాక్షికంగా దెబ్బతిన్న పక్కా గృహాలకు 5200, కచ్చా ఇళ్లకు 3200 మరియు పశువుల కొట్టాలకు 2100 రూపాయలు ప్రభుత్వ ఆదేశాల మేరకు నష్టపరిహారం కింద మొత్తం 394700 రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పెద వాగు ప్రాజెక్టు వరద బాధితులకు గుమ్మడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో పునరావాసం కల్పించి శుక్రవారం మరియు శనివారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో వరద బాధితులకు భోజన ఏర్పాటు చేశామని తెలిపారు. గుమ్మడివల్లిలో ఎన్పీడీసీఎల్ సిబ్బంది ద్వారా విద్యుత్తు సరఫరా పునరుద్ధరించారు. వరద బాధితులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు

# ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించిన పోలీసులు





తరంగాలు ప్రతినిధి/నూగూరు వెంకటాపురం :-
ఆదివారం రోజు సాయంత్రం మండల పరిధిలోని తిప్పాపురం పంచాయితీ లోని పెంకవాగు గ్రామాన్ని వెంకటాపురం సిఐ బండారి కుమార్ స్పెషల్ పార్టీ సిబ్బంది తో సందర్శించి పెంక వాగు ఉధృతం గా ప్రవహిస్తున్నందున గ్రామస్తులు ఎవరు చేపల వేట కొరకు వెళ్లొద్దని,అప్రమత్తం గా ఉండలని పలు సూచనలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటాపురం సివిల్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు ది.18.07.2024 నాడు చేపల వేటకు వెళ్ళి అదృశ్యమైన తానిపర్తి కి చెందిన బాణారి రాజు మృత దేహం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల సున్నం బట్టి గ్రామ సమీపంలో నీ గోదావరి వద్ద లభ్యమైనది.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి శవ పంచనామా,పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని వెంకటాపురం ఎస్సై తిరుపతి రావు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



తరంగాలు ,ఆలేరు ,ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరూ కలిసి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ జరిగినందున రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన సత్యనారాయణ, మౌలానా, శీను, వెంకటయ్య, లక్ష్మయ్య ,భిక్షం, లింగమయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రేస్ నాయకులు, రైతులు హాజరై విజయవంతం చేశారు.

# పల్లె పాటల ప్రస్థానంలో పాటకు పాతికేళ్లు

-రంగ రంగ వైభవముగా పాగి పాటల సందడి.
-ఉర్రూతలూగించిన పల్లె పాటలు
-పాటలతో దద్దరిల్లిన భక్త రామదాస్ కళాక్షేత్రం






తరంగాలు /ఖమ్మం ప్రతినిధి
ఖమ్మం భక్త రామదాసు కళక్షేత్రంలో శనివారం రాత్రి జరిగిన పల్లె పాటల ప్రస్తానం పాగి పాటకు పాతికేళ్ళు కార్యక్రమంలో ప్రముఖ గాయకులు ఆలపించిన పల్లె పాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. గాయకుడు పాగి వెంకన్న పాటల ప్రస్థానం కు పాతికేళ్ళు నిండిన సందర్భంగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన నిర్వహించి ప్రారంభించాడు పాగి వెంకన్న పాటల ప్రస్థానంలో ఎన్నో వడిదుడుకులను చవిచూసాడని పాటని నమ్ముకుని జీవనం గడుపుతున్నాడని ప్రముఖ గాయకుడు గిద్దే రామ నరసయ్య అన్నారు. ఆయన వెంకన్నను హత్తుకుని పాట పాడుతూ ఆకట్టుకున్నాడు . ఎంతోమంది గాయకులు పల్లె పాటలు పాడి ప్రేక్షకులను అలరించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ జర్నలిస్టు చిర్రా రవి అధ్యక్షత వహించగా ప్రజా గాయకుడు యశ్వంత్ మేడం శేషగిరి జబర్దస్త్ రాజమౌళి రవికుమార్ ప్రసాద్ గుద్దేటి వీరభద్రం ,నిర్మల పమ్మీరవి కొమర వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

తరంగాలు న్యూస్ మహబూబాబాద్
జిల్లాలో రానున్న రెండు, మూడు రోజుల్లో భారీ వర్షాలు పడే ఆవకాశం ఉందని నీటి ప్రవాహముల దగ్గరగా ఉన్నపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ నెంబర్ 7995074803 ను ఏర్పాటు చేశామన్నారు. భారీ



వర్షాల నేపథ్యంలో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వర్షాల వేళ ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో పిడుగుపాటుకు ఆవకాశం ఉంటుందని, కావున చెట్లు కింద, చెట్ల సమీపములో, టవర్స్ దగ్గర ఉండరాదన్నారు. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ఎలక్ట్రికల్, వస్తువులు, మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని, విద్యుత్ తీగలకు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

# జిల్లా కేంద్రాల్లో విజయ వంట నూనెల సూపర్ మార్కెట్లు

-మంత్రి తుమ్మల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా
-ఆరోగ్య లక్ష్మి విజయ ఆయిల్ ప్రతి ఇంట్లో ఉండాలి
-తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి



తరంగాలు హైదారాబాద్/ హన్మకొండ ప్రతినిధి
రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న విజయ ఆయిల్ సూపర్ మార్కెట్ ను సందర్శించి..విజయ ఆయిల్ సేల్ ను పెంచాలని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి అధికారులను ఆదేశించారు.ఆర్.టి.సి క్రాస్ రోడ్డు విజయ వంట నూనెల విక్రయ కేంద్రం,విజయ ఆయిల్ స్టాక్ స్టేషన్ ను ఆయిల్ ఫెడ్ అధికారులతో కలిసి ఆయన శనివారం రోజు పరిశీలించారు.తెలంగాణ ప్రతి జిల్లా కేంద్రంలో కార్పొరేషన్ ఆధ్వర్యంలో విజయ వంట నూనెలు,సన్ ఫ్లవర్,వేరు శనగ,రైస్ బ్రాన్,దీపం ఆయిల్ ఉత్పత్తుల ను సూపర్ మార్కెట్లను ఏర్పాటు చేసి విజయ ఉత్పత్తులను మార్కెట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఆయిల్ ఫామ్ కు అనుబంధం గా మార్కెట్ లో విస్తరించినపుడే రైతు కు లాభం ఉంటుందన్నారు.మార్కెట్లోనాణ్యతకు మారుపేరుగా సన్ ఫ్లవర్, వేరుశనగ,రైస్ బ్రాన్ ఆయిల్ ను విజయ వంట నూనెల విక్రయ కేంద్రాల ద్వారా బ్రాండెడ్ గా వుండేలా చేయాలని ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్ గా జంగా రాఘవరెడ్డి ఆకాంక్ష అన్నారు.అవసరమైన అత్యాధునిక టెక్నాలజీ, అన్ని వసతులను కూడా కార్పోరేషన్ తరఫున అందిస్తామన్నారు. ధర తక్కువ అని కల్తీ నూనేలు కోని ఆరోగ్యాలను పాడు చేసుకోవద్దని ప్రజలకు సూచించారు.ప్రతి వంటింట్లో ఆరోగ్య లక్ష్మీ అయిన విజయ వంట నూనె వుండేలా కార్పోరేషన్ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.నూతన భవనం ,షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు కు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో నే ఏర్పాటు చేస్తామన్నారు.

# అప్రమత్తంగా ఉండండి జిల్లా కలెక్టర్ల సమావేశంలో సిఎస్ శాంతి కుమారి



తరంగాలు హైదారాబాద్/ హన్మకొండ ప్రతినిధి
ఉత్తర తెలంగాణాలోని 11 జిల్లాలలో ఈ నెల 20, 21 తేదీల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ఆయా జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. శని, ఆదివారాల్లో 11 జిల్లాలకు ఆరంజ్ అలర్ట్ ను ప్రకటిం చిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో సమా వేశం నిర్వహించారు ఈ సందర్భంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ. పెద్దపల్లి, కరీంనగర్, ములుగు, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, హన్మకొండ, జగిత్యాల, ఖమ్మం,కొత్తగూడెం, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతా వరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు..ఈ సందర్భంగా ఈ జిల్లాలకు చెందిన కలెక్టర్లు ఏవిధమైన ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా సంబంధిత ప్రభుత్వ విభాగాలతో కలసి ముందు జాగ్రత చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రధానంగా వాగుల వద్ద తగు బందోబస్తును ఏర్పాటు చేసి, ప్రమాదకరంగా ప్రవహించే వాగులను ప్రజలు దాటకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ 11 జిల్లాల్లో కలెక్టరేట్లలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని,పోలీస్ తదితర శాఖల అధికారుల తో సమన్వయ సమావేశాలు నిర్వహించాలని తెలియచేశారు..

# పొంగి పోరుకుతున్న వాగులకు వద్ద బారికెడ్స్ ఏర్పాటు



తరంగాలున్యూస్ మహబూబాబాద్
మహబూబాబాద్ జిల్లా గార్ల పోలీస్ స్టేషన్ పరిధిలోరాంపూర్ చెక్ డాం నీటిమట్టం 2సెంటిమెటర్లు మేరకు పెరిగినందున గార్ల ఎస్.ఐ ఎన్. జీనాథ్ గారు సిబ్బంది తో కలసి వాహనాలు వెళ్లకుండా బారికెడ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.

# షరతులు లేకుండా, అర్హులైన ప్రతి రైతుకు రుణ మాఫి చెయ్యాలి



మోత్కూరు తరంగాలు
రుణమాఫి విషయంలో, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల వల్ల, అర్హులైన పేద రైతులు, తీవ్రంగా నష్ట పోతున్నారని, షరతులు లేకుండా, అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫి వర్తింప చెయ్యాలని, రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూర్ లో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.... ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం, వ్యవసాయ పెట్టుబడి కోసం రైతులు తీసుకున్న అన్ని రకాల పంట రుణాలను ఏకకాలంలో మాఫిచేసి, ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. రైతు పాసుబుక్కు ప్రకారం రుణమాఫి చేస్తామన్నా ప్రభుత్వం, రేషన్ కార్డు ప్రామాణికం చేయడంతో, చాలామంది రైతులు నష్ట పోతున్నారని, అన్నారు. అనేక మంది సన్న, చిన్నకారు రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ పెట్టుబడుల కోసం బంగారం తాకట్టు పెట్టి, బ్యాంకుల వద్ద పంట రుణాలు తెచ్చారని, అన్నారు. ఏలాంటి షరతులు లేకుండా, పట్టా పాసుబుక్కు కలిగిన ప్రతి రైతుకు, వ్యవసాయ పెట్టుబడి కోసం తెచ్చిన అన్ని రకాల రుణాలకు వర్తింపచేసి, ఏక కాలంలో రైతులందరికి రుణమాఫి చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున, రైతు భరోసా డబ్బులు కూడా రైతుల ఖాతల్లో వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్టల చంద్రయ్య, దడిపల్లి సైదులు ఉన్నారు.

# ఐకాన్ పబ్లిక్ స్కూల్ పైన విచారణ జరిపించాలి



వెల్దండ తరంగాలు
పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వెల్దండ ఎం ఈ ఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు నాయకులు మాట్లాడుతూ వెల్దండ మండలం కొట్ర గేటు వద్ద ఉన్న ఐకాన్ పబ్లిక్ స్కూల్ పేరుకు అనుమతి లేదని, శాస్త్ర స్కూల్ పేరుమీద అనుమతి ఉన్నదని, కానీ ఆ స్కూల్ యాజమాన్యం బస్సు మీద శాస్త్ర స్కూల్ అని పెట్టుకున్నారని , స్కూల్ బోర్డు ఐకాన్ పబ్లిక్ అని పెట్టుకొని ప్రచారం చేసుకుంటున్నారని అన్నార. వెల్దండ ఎం ఈ ఓ విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు అర్జున్,నితిన్,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలు అమలు చేసే వరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీజేపీ వదిలిపెట్టదు

**-బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి**



**వనపర్తి తరంగాలు**

వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో జిల్లా అధ్యక్షులు డి. నారాయణ అధ్యక్షతన శనివారం వనపర్తి జిల్లాలోని ముఖ్య నాయకులకు కార్యకర్తలకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై రాజకీయ మరియు వ్యవసాయ తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణను కెసిఆర్ పదేళ్లలో అప్పుల ఊబిలోకి నెట్టివేస్తే వంద రోజులలో ఆరు గ్యారంటీల మాటున 420 హామీలను నెరవేరుస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజల ఆశలను వమ్ము చేసిందని తీవ్రంగా ఆక్షేపించారు.ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవడంలో ఉన్న ఉత్సాహం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలపై లేదని ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామాలకు నిధులు రావడం లేదని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను సైతం పక్కదారి పట్టించి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టి రుణమాఫీ చేశానని కాంగ్రెస్ గొప్పలు చెబుతుందని రైతులందరికీ ఏలాంటి ఆంక్షలు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని పట్టాదారు రైతులకు కౌలు రైతులకు రైతు భరోసా విడుదల చేయాలని రైతు కూలీలకు 12,500 ఆర్థిక తోడ్పడు ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వెంటనే ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు యువ వికాసం కింద ఐదు లక్షల విద్య భరోసా కార్డు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి జాబ్ క్యాలెండర్ ప్రతి నిరుద్యోగికి 4 వేల నిరుద్యోగ భృతి హామీలు ఎండమావిగా మారాయని ఏడు నెలలైనా ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని రేషన్ కార్డు లేకపోవడం వల్ల గ్యాస్ కనెక్షన్, ఆయుష్మాన్ భారత్, పీఎం ఆవాస్ యోజన ఉచిత రేషన్ బియ్యం వంటి సంక్షేమ పథకాలు అందక ప్రజలు ఆందోళనలో ఉన్నారని జిల్లాలో దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వంలో గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారుల డీడీ లను తిరిగి ఇవ్వాలని అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రతి అసెంబ్లీకి 3,500 ఇందిరమ్మ ఇండ్ల ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఒక్క ఇంటికి పునాదివేయలేదని లబ్ధిదారుల ఎంపిపై దృష్టి లేదని జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారుల ఎంపికకు నిబంధనలు ప్రకటించి ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి, దేవరకద్ర అసెంబ్లీ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మెంటపల్లి పురుషోత్తం రెడ్డి, మున్నూరు రవీందర్, బి. శ్రీశైలం, జ్యోతి రమణ, చిత్తారి ప్రభాకర్, ఏ.రామన్ గౌడ్, కె.మాధవరెడ్డి, గౌని హేమారెడ్డి, ఏ.సీతారాములు, బండారు కుమారస్వామి, ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, బండారు కుమారస్వామి, సుమిత్రమ్మ, బాశెట్టి శీను, ధారా సింగ్, శ్రీనివాస్ గౌడ్, ముప్పూరి చెన్నయ్య, బోయల రాము, పెద్దిరాజు, శ్రీనివాస్ రెడ్డి, మోర్చాల జిల్లా అధ్యక్షులు అశ్విని రాధా, శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, ప్రవీణ్ కుమార్, రవి నాయక్, ఎండి ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి సంరక్షించాలి

**-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి**



**ఆమనగల్లు-తరంగాలు**

చెట్లను నాటడమే కాకుండా రక్షించి పోషించే బాధ్యత మనపై ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం అమనగల్లు మండలంలోని మేడిగడ్డ తండా గేటు సమీపంలో ఉన్న వెంచర్ లో వనమహోత్సవ కార్యక్రమంను మండల ఎంపీడీఓ ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే కసిరెడ్డి స్థానిక సిఐ ప్రమోద్ కుమార్,ఎంపీడీఓ కుసుమా మాధురి,ఫారెస్ట్ శాఖ ఎస్.ఐ దేవేందర్ నాయక్.సివిల్ ఎస్.ఐ వెంకటేష్.ఎంపీఓ ఉమారని,సూపర్డెంట్ రమేష్,కార్యదర్శి వెంకటయ్య,మాజీ ఎంపీపీ అనిత లతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి మొక్కలను నాటారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమి మీద పచ్చదనం కనుమరుగవుతున్న నేపథ్యంలో పర్యావరణ సమతుల్యం లోపిస్తుంది, ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం బాధ్యతగా స్వీకరిస్తే భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణాన్ని అందించేందుకు వీలవుతుందని చెట్లు మానవ మనుగడకు,వాతావరణ అనుకులానికి జీవన ఆధారమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగన్.పట్టణ అధ్యక్షుడు మనయ్య,కె.ఎన్.ఆర్ సేవదళం అధ్యక్షుడు మెకానిక్ బాబా,కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్, కృష్ణ,శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య.శ్రీశైలం.ప్రసాద్, రాఘవేందర్.ఖాదర్,మైసయ్య.సురేష్.పర్వతాలు,ఫిరోజ్, రహీం, తదితరులు పాల్గొన్నారు

# పేరుకే అది డిగ్రీ కళాశాల..







**-అధ్యాపకులు తప్ప విద్యార్థులు కనిపించని వైనం..**
**-విద్యార్థుల గైహాజరుపై దృష్టి సారించని ప్రిన్సిపల్ సహా అధ్యాపక సిబ్బంది..**
**-నిర్వహణ లోపంతో మనుగడ కోల్పోతున్న వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల..**
**-విద్యాశాఖ అధికారులు దృష్టి సాధించాలి....**
**-ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెల్లం కార్తీక్, వర్ధన్నపేట పట్టణ కార్యదర్శి గోరుకొండ శివమణి...**



బెల్లం కార్తీక్
ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు



శివమణి గోరుకొంటి
ఏబీవీపీ వర్ధన్నపేట నగర కార్యదర్శి


**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

పేరు గొప్ప ఊరు దిబ్బ అనే చందంగా తయారైంది వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరిస్థితి అని ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెల్లం కార్తీక్, వర్ధన్నపేట పట్టణ కార్యదర్శి గోరుకొండ శివమణి ఆన్నారు.అది ప్రభుత్వ డిగ్రీ కళాశాల.. అక్కడ అధ్యాపకులు తప్ప విద్యార్థులు కనిపించరు.వివిధ గ్రూపులు అన్నింట కలిపి 386 మంది విద్యార్థులు ఉన్నారని నిర్వాహకులు చెబుతున్నప్పటికీ అందులో ఏ ఒక్క విద్యార్థి కళాశాలకు హాజరు కనిపించరు. 13 మంది అధ్యాపకులు ఉన్న డిగ్రీ కళాశాలలో విద్యార్థులు కనిపించకపోవడం గమనార్హం అన్నారు.విద్యార్థుల గైహాజరు పై కళాశాల ప్రిన్సిపల్ గొర్కాటి పోషయ్య ను వివరణ కోరగా పొంతన లేని సమాధానాలు చెబుతూ దాటవేస్తున్నారు. అడిగేది ఒకటైతే చెప్పేది మరొకటి అన్నట్లు సదరు ప్రిన్సిపల్ వ్యవహార శైలి ఉంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పట్టణంలో శాశ్వత భవనం లేకపోవడంతో ఎస్టీ వసతి గృహంలో ప్రస్తుతం డిగ్రీ కళాశాల కొనసాగుతోంది. అయితే అందులో ఉన్న ప్రతి తరగతి గది ఖాళీ బెంచీలు కుర్చీలతో దర్శనమిస్తోంది. విద్యా సంవత్సరం ప్రారంభమై , ఇన్ని రోజులు గడుస్తున్న విద్యార్థులు క్లాసులకు హాజరు కాకపోవడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యార్థుల గైహాజరు విషయంపై దృష్టి సారించాల్సిన అధ్యాపక బృందం కేవలం హాజరు పట్టిలో తమ పేరు హాజరు వేసుకునేందుకే వస్తున్నారు తప్ప విద్యార్థులను కళాశాలకు రప్పించే ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడం విరసి విద్యార్థులు లేక కళాశాల వెలవెలబోతోందన్నారు. ప్రస్తుతం కళాశాలలో అధ్యాపకులు తప్ప విద్యార్థులు లేని దయనీయ పరిస్థితి నెలకొందని,కళాశాల నిర్వహణపై విద్యాశాఖ అధికారుల అలసత్వానికి తోడు నిర్లక్ష్యం కారణంగా పేరుకు డిగ్రీ కళాశాల తప్ప అక్కడ విద్యార్థుల హాజరు కనిపించని పరిస్థితి నెలకొందని అన్నారు.గత కొన్ని రోజులుగా కళాశాల నిర్వహణ గాడి తప్పడంతో విద్యార్థులు డిగ్రీ విద్యను నేర్చుకోలేకపోతున్నారు. అడ్మిషన్లు ఇన్ని అన్ని అని చెప్పినప్పటికీ ఖాళీ తరగతి గదులు దర్శనం ఇవ్వడం నిర్వాహకుల బాధితరహిత్యమే ముఖ్య కారణం అని ,వారిపై విద్యార్థి సంఘాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. కళాశాల ప్రిన్సిపల్ సహా ఇతర సిబ్బంది విద్యార్థుల గైహాజరు పై దృష్టి పెట్టాలని విద్యార్థి సంఘ నేతలు డిమాండ్ చేస్తున్నారు. పేరుకే డిగ్రీ కళాశాల గా ఉన్న కళాశాలను విద్యార్థులు హాజరై విద్యాబుద్ధులు నేర్చుకునే నిలయంగా మార్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేస్తున్నారు.




# నాని సరిపోదా శనివారంపై ఉత్కంఠ

స్టార్ హీరో నాని ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'సరిపోదా శనివారం' . నాని 31గా వస్తున్న ఈ సినిమాకు వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహిస్తున్నాడు. నాని సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బ్జడెట్, భారీ కాన్వాస్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే మూవీ నుంచి విడుదల చేసిన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే నేడు ఎస్‌జే సూర్య పుట్టినరోజు సందర్భంగా మూవీ నుంచి ఆయనకు బర్త్‌డే విషెస్ తెలుపుతూ.. స్పెషల్ వీడియో విడుదల చేశారు. అప్పట్లో నరకాసురుడు అనే రాక్షసుడు ఉండేవాడు. అతడు ప్రజల్ని బాగా హింసించేవాడు. అందుకే వాడిని వధించడానికి శ్రీ కృష్ణుడు సత్యభామతో కలిసి వెళతాడు. అంటూ హ్యాపి బర్త్ డే సర్ అంటూ విషెస్ తెలిపారు. ఇక ఈ సినిమాలో ఎస్‌జే సూర్య ఓ క్రూరమైన పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించబోతున్నట్లు తెలుస్తుంది. తన అరాచకాల్ని హీరో(నాని) హీరోయిన్‌తో కలిసి ఎలా ఎదిరించాడన్నది సినిమా కాన్సెప్ట్. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రంలో సాయికుమార్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక 'అంటే సుందరానికి' సినిమా తర్వాత నాని – వివేక్ కాంబో రిపీట్ అవుతుండడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# నేషనల్ క్రష్ ట్యాగ్ పై యానిమల్ రియాక్షన్

'యానిమల్'తో ఒక్కసారిగా ఫేమ్ సొంతం చేసుకున్నారు బాలీవుడ్ నటి త్రిప్తి దిమ్రి. ఈ సినిమా తర్వాత యూత్‌లో ఆమెకు ఫాలోయింగ్ విపరీతంగా పెరిగింది. దీంతో ఆమె నేషనల్ క్రష్‌గా గుర్తింపు సొంతం చేసుకున్నారు. అభిమానులు తనని 'నేషనల్ క్రష్' అని పిలవడంపై తాజాగా త్రిప్తి స్పందించారు. ఆ ట్యాగ్ విషయంలో తాను ఆనందంగా ఉన్నట్లు చెప్పారు. బాలీవుడ్‌లో కెరీర్ మొదలుపెట్టి దాదాపు ఏడేళ్లు అయ్యింది. అందుకు సంతోషంగా ఉన్నా. గొప్ప నటీనటులు, దర్శకులతో వర్క్ చేస్తానని కెరీర్ ఆరంభంలో ఎప్పుడూ అనుకోలేదు. ఎందుకంటే, యాక్టింగ్‌ను నేను సీరియస్‌గా తీసుకోలేదు. మొదటి సినిమా పూర్తైన తర్వాత కెరీర్‌ను విధికే వదిలేశా. 'ఒక సినిమా పూర్తి చేశా. అదృష్టం ఉంటే రెండో సినిమా రావొచ్చు' అనుకున్నా. అలాంటి సమయంలో 'లైలా మజ్ను' కోసం ఆడిషన్‌లో పాల్గొన్నా. ఆనాటి నుంచి యాక్టింగ్‌పై దృష్టిపెట్టా. నటనలో శిక్షణ తీసుకొన్నా. ప్రేక్షకులు నా నటనతో కనెక్ట్ అవుతున్నారు. నేషనల్ క్రష్ అనేది నా దృష్టిలో ట్యాగ్ మాత్రమే కాదు. అభిమానుల ప్రేమ. వాళ్లు నన్ను అలా పిలుస్తున్నందుకు ఆనందంగా ఉన్నా. ఇది నాపై మరింత బాధ్యత పెంచింది. ప్రేక్షకులను అలరించే చిత్రాల్లో నటించాలని తెలియజేసింది' అని తెలిపారు. త్రిప్తి నటించిన సరికొత్త చిత్రం 'బ్యాడ్‌న్యూస్'. ఆనంద్ తివారీ దర్శకుడు. విక్కీ కౌశల్, అమీ విర్క్ కీలక పాత్రలు పోషించారు. ఎన్నో అంచనాల మధ్య శుక్రవారం ఈసినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. మంచి టాక్ సొంతం చేసుకుంది.

# వెబ్ సీరిస్‌లపై దృష్టి పెట్టిన సమంత




ఒకప్పుడు వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద అలరించిన సమంత ఇప్పుడు ఓటీటీ వేదికగానూ సత్తా చాటుతున్నారు. ఇప్పటికే 'ఫ్యామిలీమెన్ 2'లో ఆమె నటనకు అందరూ ఫిదా అయ్యారు. ఇప్పుడు మరో సరికొత్త సిరీస్‌లోనూ సమంత నటించడానికి సిద్ధమయ్యారు. రాజ్ అండ్ డీకే సారథ్యంలో రూపొందబోయే పీరియాడిక్ ఫాంటసీ సిరీస్‌లో సమంత నటించబోతున్నారట. ఆదిత్య రాయ్‌కపూర్, వామికా గబ్బీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. 'తుంబాద్' వంటి మిస్టీరియస్ థ్రిల్లర్ తీసిన రాహి అనిల్ బార్వి దీనికి దర్శకత్వం వహించనున్నారు. త్వరలోనే ఇందుకు సంబంధించిన వివరాలను ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ వెల్లడించనుంది. ఇప్పటివరకూ భారతీయ సినిమా తెరపై రాని సరికొత్త కథాంశంతో ఈ సిరీస్‌ను తీయబోతున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. సిరీస్ చూస్తున్న ప్రేక్షకుడిని మరో సరికొత్త ఊహా ప్రపంచంలోకి తీసుకెళ్తుందట. మోసం, నమ్మకద్రోహం, ప్రేమ, త్యాగం ఇలా అన్ని అంశాలను మేళవించిన కథతో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. తొలుత దీన్ని సినిమాగా తీయాలనుకున్నా, తెరపై ఆవిష్కరించే అంశాలు ఎక్కువగా ఉండటంతో వెబ్‌సిరీస్‌గా మలిచారు. ఆదిత్యరాయ్ కపూర్‌కు ఇది రెండో వెబ్‌సిరీస్ ఆయన నటించిన 'ది నైట్ మేనేజర్' డిస్నీ?హాట్‌స్టార్ వేదికగా మంచి టాక్‌ను సొంతం చేసుకుంది. ఇక సమంత రాజ్ డీకే దర్శకత్వంలో 'సిటాడెల్: హనీ బన్నీ'లో నటిస్తోంది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సిరీస్ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకొంటోంది. వామీ గబ్బీకి ఇది ఐదో వెబ్‌సిరీస్. రాజ్ అండ్ డీకేల విషయానికొస్తే నెట్‌ఫ్లిక్స్ కోసం వాళ్లు చేసిన 'గన్స్ అండ్ గులాబ్స్' పర్వాలేదనిపించింది. ప్రస్తుతం 'ఫ్యామిలీమెన్ 3' చేస్తున్నారు. ఇది అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది.

## బాలీవుడ్ వైపు నడిపించింది అదే!: అనన్యపాండే



లైగర్'తో తెలుగు ప్రేక్షకులను పలకరించిన బాలీవుడ్ భామ అనన్యపాండే. ప్రస్తుతం ఈ స్టార్‌కిడ్‌కి బాలీవుడ్ అవకాశాలకు కొదవలేదు. త్వరలో 'కాలీ మీ బే' అనే వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే ఈ అమ్మడి చేతిలో రెండుమూడు సినిమాలు కూడా ఉన్నాయి. తాజాగా అనన్య ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తాను నటిని కావడానికి ప్రేరేపించిన అంశాల గురించి ఆసక్తికరంగా చెప్పింది.'చిన్నప్పట్నుంచి నటన అంటే పిచ్చి. అది ఏ స్థాయిలో ఉంటే, ఎదుటివారి దృష్టిని ఆకర్షించడానికి తరచుగా మా అన్నయ్య, చెల్లితో గొడవ పడేదాన్ని. వాళ్లను కొట్టేదాన్ని కూడా. కానీ నాది నటన అని వాళ్లకు తెలిసిపోతుండేది. చివరకు నిజంగా కొట్టుకున్నా నటనే అనుకునేవారు. ఆ నటనే నన్ను బాలీవుడ్‌వైపు నడిపించింది. ఒకరిని ఇమిటేట్ చేయడం అన్నా, అందర్నీ కూర్చోబెట్టి కథలు చెప్పడం అన్నా నాకిష్టం.' అని చెప్పుకొచ్చింది అనన్యపాండే.





# రవితేజతో ఆ సూపర్ హిట్ మూవీ మిస్సైన హీరోయిన్ ఆసిన్..

మాస్ మాహారాజా రవితేజకు ఉన్న ఫ్యాన్ పాలోయింగ్ గురించి చెప్పక్కర్లేదు. ఆయన యాక్టింగ్, మేనరిజం, స్టైల్, డైలాగ్ డెలివరీకి యువతలో మంచి క్రేజ్ ఉంది. ఇక రవితేజ నటించిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్స్ అయ్యాయి. మరికొన్న సినిమాలు కమర్షియల్ హిట్ కాలేకపోయినా.. అడియన్స్ నుంచి పాజిటివ్ రివ్యూస్ అందుకున్నాయి. రవితేజ చిత్రాలు ఏళ్లు గడిచినా ఫ్రెష్ గానే ఉంటాయి. ఇక కొన్ని సినిమాల్లోని సన్నివేశాలు తలచుకోగానే ప్రేక్షకుల ముఖాల్లో నవ్వులు తెప్పిస్తాయి. అందులో వెంకీ సినిమా ఒకటి. ఇందులోని ట్రైన్ సీక్వెన్స్ కామెడీ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. సోషల్ మీడియాలో ఆ ఎపిసోడ్ కు సంబంధించిన మీమ్స్ హంగామా అంతా ఇంతా కాదు.. ఆ సినిమా విడుదలై 20 సంవత్సరాలు పూర్తైంది. ఈ సందర్భంగా గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న డైరెక్టర్ శ్రీను వైట్ల ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఆసక్తికర విషయాలు తెలియజేశాడు.ాగార్జున సాగర్?కు వెళ్లి అక్కడే స్క్రిప్ట్ పూర్తి చేసే అలవాటు తనకు వెంకీ సినిమాతోనే మొదలైందని అన్నారు డైరెక్టర్ శ్రీనువైట్ల. అలాగే ఈ సినిమా కోసం ముందుగా హీరోయిన్ గా ఆసిన్ ను అనుకున్నామని.. కానీ కుదరలేదన్నారు. ట్రైన్ సీన్స్ లో ప్రముఖ కమెడియన్ ఎంఎస్ నారాయణను తీసుకుందామని ప్రయత్నించినా అది సాధ్యపడలేదన్నారు. ఈ సినిమాకు ముందుగా ట్రైన్ సీక్వెన్స్ వర్కౌట్ కాదేమోనని అందరూ సందేహించారని.. కానీ చివరకు ఆ సన్నివేశాలకే ఎక్కువ రెస్పాన్స్ వచ్చిందని అన్నారు. వెంకీ సినిమా బాగుందని చిరంజీవి సర్ చెప్పడమే ఈ సినిమా విషయంలో తనకు వచ్చిన బెస్ట్ కాంప్లిమెంట్ అని.. వెంకీ 2 తెరకెక్కించే ఆలోచన కూడా వచ్చిందని గతంలో చెప్పుకొచ్చారు. డైరెక్టర్ శ్రీను వైట్ల, రవితేజ కాంబోలో వచ్చిన వెంకీ సినిమాలో హీరోయిన్ గా స్నేహ నటించింది. ఇందులో శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, రామచంద్ర, బ్రహ్మానందం, ఏవీఎస్ కీలకపాత్రలు పోషించగా.. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com